
సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 15 నవంబరు 2022 మంగళవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 264

## జగన్‌రెడ్డి హాలిడే తీసుకోవడమే మిగిలింది!

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



7

## పడకేసిన పక్కా ఇళ్ల పథకం

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు



7

వినుకొండను మాఫియాలకు అడ్డాగా మార్చిన ఘనుడు

# నటబ్రహ్మా



- పేదల ఇళ్లస్థలాల పేరుతో రూ.18 కోట్ల దోపిడీ
- రూ.700 కోట్ల విలువైన ఎన్ఎస్‌పి భూములపై కన్ను
- అడుగడుగునా భూదందా, రియల్ ఎస్టేట్ వ్యాపారం
- బ్రోకర్లతో ఇసుక మాఫియా... నెలకు రూ.6కోట్లు హాంఫట్
- గిరిప్రదక్షణ రోడ్డుచుట్టూ బొల్లా రియల్ ఎస్టేట్ మాఫియా
- రేషన్ బియ్యం నుంచి బార్లదాకా అన్నింటా బ్రహ్మనాయుడు బినామీలే!

6

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

వేషధారణ, ఆహార్యం, హావాభావాలు చూసిన వారెవరైనా ఆహా ఎంత పెద్దమనిషి... అనవసరంగా ప్రతిపక్షాలు ఆడిపోసుకుంటున్నాయని అపార్థం చేసుకుంటారు. నిజజీవితంలో ఆయన రూటే సపరేటు. కల్లాకపటం తెలియని వినుకొండను మాఫియాలకు అడ్డాగా మార్చి కోట్లు కొల్లగొడుతున్న ఆ పెద్ద మనిషి ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు. పేదల ఇళ్లస్థలాల నుంచి వారుతినే చౌక బియ్యం వరకు, ఇసుక మాఫియా నుంచి భూదందాల వరకు అన్నింటా తానై వ్యవహరిస్తూ అవినీతి సామ్రాజ్యానికి అనకొండలా మారారు వినుకొండ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని పేదల భూములను లాగేస్తూ వందలకోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగిస్తున్న అక్రమార్కుడాయన. తన చేతికి మంటి అంటకుండా ఒక్కోవిభాగానికి ఒక్కో బ్రోకర్ ను ఏర్పాటుచేసుకొని వ్యవస్థీకృత అవినీతికి తెరలేపారు.

జగన్‌రెడ్డి నిర్వాకం వల్లే...

# ఆక్వారైతుల అష్టకష్టాలు

ఉండిలో ఆక్వారైతుల పోరుబాటకు అపూర్వ స్పందన

4



# మహాపురుషుడి మైలురాళ్లు



## సబ్ రిజిస్ట్రార్

1946 మద్రాస్ సర్వీస్ కమీషన్ పరీక్షలో ఉత్తీర్ణులై రూ.190/- జీతానికి ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించిన అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్


## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### హైదరాబాద్‌లో నల్సార్ యూనివర్శిటీ

ప్రతిష్టాత్మకమైన నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 55 ఎకరాల్లో 1998లో నెలకొల్పారు మన చంద్రన్న

- టి.డి. జనార్థన్




"ప్రజాస్వామ్యాన్ని
కంటికి రెప్పలా
కాపాడటం
మా తెలుగుదేశం పార్టీ
పవిత్ర కర్తవ్యం"
#100YearsOfNTR #NTRLivesOn


ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
129
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
ప్రభుత్వ ఉద్యోగులు
అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను వారి అర్హత, సర్వీసును పరిగణనలోకి తీసుకుని వీలైనంత ఎక్కువ మందిని రెగ్యులరైజ్ చేస్తాం.
నేడు
మూడున్నరేళ్లలో ఒక్కరిని కూడా రెగ్యులర్ చేయలేదు. ఉన్న ఉద్యోగులను తొలగించారు.
ఉద్యోగులను నిట్టనిలువునా వంచించిన జగన్‌రెడ్డి

# జగన్‌రెడ్డి నిర్వాకం వల్లే ఆక్వారైతుల అష్టకష్టాలు

- ఉండిలో కదంతొక్కిన ఆక్వా రైతులు
- టిడిపి ఆక్వా రైతు పోరుబాటకు అపూర్వ స్పందన
- టిడిపి అధికారంలోకి వస్తే ఆక్వాకు రూ.1.50కే విద్యుత్
- రాజకీయాలకు అతీతంగా మాజీ మంత్రి కామినేని సంఘీభావం



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - పశ్చిమగోదావరి)

పెరుగుతున్న ఉత్పత్తి వ్యయం... దిగజారుతున్న ఆదాయం.. వెరసి ఆక్వా రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టేశాయి. దేశానికి వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెడుతున్న ఆక్వా రైతులు ఇప్పుడు అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు. వైసీపీ ప్రభుత్వ అరాచక విధానాలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అసమర్ధ పాలన ఆక్వా రైతును క్రాప్ హాలిడే దిశగా అడుగులు వేయిస్తున్నాయి. పెట్టిన పెట్టుబడులు తిరిగిరాక.. చేసిన అప్పులు తీర్చలేక ఆవేదన నుండి ఆవేశం పుట్టుకొచ్చింది... ఆగ్రహం పెల్లుబికింది. పశ్చిమ గోదావరి జిల్లా ఉండిలో సోమవారం నాడు ఆక్వా రైతాంగం కదం తొక్కింది. వైసీపీ అసమర్ధ పాలనపై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యాన చేపట్టిన ఉభయగోదావరి జిల్లాల ఆక్వా రైతు పోరుబాటకు రైతాంగం వెల్లువలా తరలివచ్చారు. నాణ్యమైన సీడ్ దొరకక.. ఫీడ్ ధర అందుబాటులో లేక అల్లాడుతున్న ఆక్వా రైతును వైసీపీ ప్రభుత్వం నూతన ఆక్వా పాలసీ తెచ్చి ఆంక్షలు, అడ్డగోలు నిబంధనలు, విద్యుత్ సబ్సిడీని ఎత్తివేయడం పై తెలుగుదేశం ఆధ్వర్యాన ఉండిలోని విద్యుత్ సబ్ స్టేషనును ఆక్వా రైతులు ముట్టడించారు. పోలీసు ఆంక్షలను తోసిరాజంటూ సబ్ స్టేషన్ ఎదుట రైతులు ధర్నా చేశారు. తెలుగుదేశంపార్టీ ముఖ్య నేతలతో పాటు జోన్-2 పరిధిలోని 35అసెంబ్లీ నియోజక వర్గాల నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, రైతు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రభుత్వ వైఫల్యా లను తూర్పారబట్టారు. ఆక్వా జోన్.. నాన్ ఆక్వా జోన్ అంటూ ప్రభుత్వ విభజన పాలసీని రద్దు చేయాలని, నాణ్యమైన సీడ్ అందించాలని, ఫీడ్ ధరలు తగ్గించాలని, అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే నేరుగా రైతుల నుండి ఆక్వా ఉత్పత్తులు కొనుగోలు చేసి దేశీయంగా మార్కెటింగ్ చేయాలని, రూపాయిన్నరకే యూనిట్ విద్యుత్ ఛార్జీ అమలు చేయాలని ఆక్వా రైతులు డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా బిజెపి ముఖ్య నేత.. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ టిడిపి ఆక్వా రైతు పోరుబాటకు సంఘీభావం ప్రకటించారు. ధర్నాకు ముందు పశ్చిమ గోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన భారీ సభ నిర్వహించారు.

## అవినీతిపరులను అందలమెక్కించడంవల్లే ఈ కష్టాలు: యనమల రామకృష్ణుడు



ఈ సభలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణు డు మాట్లాడుతూ.. అసమర్ధులకు, అవినీతిపరులకు అధికారం ఇస్తే ఇలాంటి సంక్షోభాలే చూడాల్సి వస్తుందని అన్నారు. ఒక్క ఆక్వా రంగమే కాదు రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ సంక్షోభాలను ఎదుర్కొంటు న్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అగ్రికల్చర్.. ఆక్వాకల్చర్.. హార్టికల్చర్.. అన్నింటా సంక్షోభాలేనని చెప్పారు. తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకుని లక్ష కోట్లు దోచుకున్న వ్యక్తి ఒక్క ఛాన్స్ అంటూ వస్తే రాష్ట్ర ప్రజానీకం ప్రలోభానికి లోనయి అధికారం ఇచ్చిందని, ఫలితంగా ఈ మూడేళ్లలో రాష్ట్రం సర్వనాశనమైందని యనమల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలు గమ నించి చంద్రబాబునాయుడును తిరిగి ముఖ్యమంత్రి ని చేసుకునే దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు. 2014 నుండి 2019 వరకూ అభివృద్ధిలో దేశంలోనే టాప్-5లో ఉండే ఆంధ్రప్రదేశ్ జగన్ పాలనలో 21వ స్థానానికి పడిపోయిందని యనమ ల ఆందోళన వెలిబుచ్చారు. జగన్ దోపిడీ విధానాల తో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతుంటే తాడే పల్లి ప్యాలెస్ మాత్రం అక్రమార్జనతో కళకళలాడు తోందని ఆయన ఆరోపించారు. ఇసుక, మద్యం, ఇతర ప్రకృతి వనరుల ద్వారా ప్రభుత్వానికి రావల సిన ఆదాయం దారి మళ్ళి జగన్ సొంత ఖజానికి పోతోందని ఆయన మండిపడ్డారు. ఒక పాలకుడిని తెచ్చుకునేటప్పుడు అతని చరిత్ర చూడాలని, జగన్ కుటుంబ చరిత్ర మొత్తం అవినీతి పునాదుల మీద నిర్మాణమేనని యనమల ధ్వజమెత్తారు. ఒక ఫ్యాక్షని స్ట్ రాష్ట్రాన్ని బాగు చేస్తాడనుకోవడం అత్యాశే అవు తుందని ఆయన వ్యాఖ్యానించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మూలం గ్రామాలేనని, ఆ గ్రామాలకు ఆధారం వ్యవసాయా ధారిత ఆర్థిక వ్యవస్థేనని ఆయన వివరించారు. ఐదేళ్లపాలనలో చంద్రబాబు రాష్ట్రా న్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారని, జగన్ అధికారం లోకి వచ్చాక సంక్షేమానికి సమాధి కట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్వా రైతాంగానికి చంద్రబాబు ఇచ్చిన రాయితీలకు జగన్ మంగళం పాడాడని యనమల మండిపడ్డారు. ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి జగన్మోహన రెడ్డికి గుణపాఠం చెప్పాలని యనమల పిలుపునిచ్చారు.

## జగన్ రెడ్డి నిర్లక్ష్యంవల్లే ఆక్వా సంక్షోభం: ప్రత్తిపాటి పుల్లారావు

టిడిపి జోన్-2 సమన్వయకర్త, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఆక్వా రంగం పట్ల జగన్ నిర్లక్ష్య వైఖరే ఈ సంక్షోభానికి కారణమని విమర్శించారు. దేశంలో 45 శాతం ఆక్వా ఎగుమతులు మన రాష్ట్రం నుండే జరుగుతున్నాయని, ఏటా 50 వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆక్వా ద్వారా వస్తోందని, ఇటువంటి రంగాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. ఆక్వా రంగానికి ఎంత పెద్ద మొత్తంలో సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తే అంత పెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్యం వస్తుందని ఆయన చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్వా రంగ ప్రోత్సాహానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక ఆక్వా రైతాంగం క్రాప్ హాలిడే పాటించే ప్రమాదముందని పుల్లారావు హెచ్చరించారు. ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ అని, ఐదెకరాలు, పదెకరాల పరిమితి అని నిబంధనలు పెట్టి ఆక్వా రైతులపై విద్యుత్ చార్జీల భారం మోపడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇటీవల ఆక్వా రైతాంగం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారని, టిడిపి అధికారంలోకి వస్తే ఎటువంటి పరిమితులు, నిబంధనలు లేకుండా

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# జగన్‌రెడ్డి నిర్వాకం వల్లే ఆక్వారైతుల అష్టకష్టాలు

ప్రతీ ఆక్వా రైతుకు యూనిట్ రూపాయిన్నరకే విద్యుత్ సరఫరా చేసేందుకు లోకేష్ హామీ ఇచ్చారని పుల్లారావు చెప్పారు. ఆక్వా రైతులు పెట్టుబడులు తిరిగి రాని పరిస్థితులలో కష్టాలు పడుతూసాగుకొనసాగిస్తున్నారని ఆయనఆవేదన వ్యక్తంచేశారు. భారతీ సిమ్మెంట్ ఒక రూపాయి నష్టానికి అమ్ము తావా.. మరి ఆక్వా రైతు మాత్రం తన ఉత్పత్తులను ఎందుకు నష్టానికి అమ్ముకోవాలి జగన్‌రెడ్డీ అని పుల్లారావు నిలదీశారు. కిలో రొయ్యల ఉత్పాదనకు రూ.300 వ్యయం అవుతుంటే రూ.190కు అమ్ముకోవలసి రావడం ఎంత వరకూ సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు ఆక్వా ఉత్పత్తులు కొనుగోలు చేయాలని పుల్లారావు డిమాండ్ చేశారు.



## ఆక్వారైతులపై కక్షపూరిత చర్యలు: తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షు శ్రీనివాసరెడ్డి

తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంపై జగన్ రెడ్డి సర్కార్ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. వరి, మిర్చి, ప్రత్తి, ఆక్వా.. ఇలా ఏ రంగం చూసినా సంక్షోభమేనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆక్వా విద్యుత్ సబ్సిడీల ఎత్తివేతకు వైసీపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. కాకినాడ నుండి నెల్లూరు వరకూ ఏడు జిల్లాలలో పెద్ద ఎత్తున ఆక్వా సాగు జరుగుతోందని, 4.80 లక్షల ఎకరాలలో లక్షా 60 వేల మంది ఆక్వా సాగులో ఉన్నారని ఆయన చెప్పారు. ఈ రంగం నుండి దాదాపు 20 లక్షల మంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఇటువంటి ఆక్వా రంగం సంక్షోభంలో పడితే.. ఆక్వా రైతు క్రాప్ హాలిడే ప్రకటిస్తే పరిస్థితి ఏమిటని ఆయన నిలదీశారు. ఇప్పటికే అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరి రైతులు క్రాప్ హాలిడే ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. "ఫీడ్ ధర పెరిగింది.. విద్యుత్ చార్జీలు పెరిగాయి..కానీ రొయ్య ధర మాత్రం దిగజారింది.." అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సోయాబీన్ ఎగుమతులను కేంద్రం ప్రోత్సహించడం వల్ల దేశీయంగా ఫీడ్ ధర పెరుగుతోందని ఆయన చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్లే ఆక్వా రంగం సంక్షోభంలో పడుతోందని మర్రెడ్డి ఆరోపించారు. ఆక్వా రైతులకు మద్దతుగా డిసెంబర్ నెలలో ఏడు జిల్లాల నుండి ఆక్వా రైతాంగాన్ని సమీకరించి తెలుగురైతు ఆధ్వర్యంలో ఫిషరీస్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రకటించారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ...జగన్ రెడ్డి ప్రభుత్వానికి స్కాములు తప్ప.. స్కీములు తెలియవని ఎద్దేవా చేశారు. దోచుకోవడం తప్ప వైసీపీ ప్రభుత్వానికి ప్రజల సమస్యలు పట్టవన్నారు. ప్రభుత్వ చేతగానితనం వల్లే రైతాంగం అనేక కష్టాలు పడుతోందన్నారు. ఆక్వా రైతాంగం మాదిరిగానే ధాన్యం పండించే అన్నదాత కూడా అనేక కష్టాలు పడుతున్నారని ఆయన చెప్పారు. ధాన్యం రైతుల సమస్యలపై ఈ నెల18వ తేదీన అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట కేంద్రంగా రైతుపోరుబాట చేపడుతున్నట్లు ప్రకటించారు. జోన్-2 పరిధిలోని రైతాంగమంతా మండపేట తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి నేత, మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఈ సభకు వచ్చి ఆక్వా రైతుల సమస్యలపై టిడిపి పోరుబాటకు సంఘీభావం ప్రకటించారు. ఆక్వా రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారు.

ఈ సభలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ మంత్రులు మాగంటి బాబు, గొల్లపల్లి సూర్యారావు, చిక్కాల రామచంద్రరావు, కెఎస్ జవహర్, పీతల సుజాత, మాజీ ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యేలు ఆరుమిల్లి రాధాకృష్ణ, బూరుగుపల్లి శేషారావు, గన్ని వీరాంజనేయులు, అయితాబత్తుల ఆనందరావు, జయమంగళం వెంకటరమణ, చెల్లి వివేకానంద, వేటుకూరి శివరామరాజు, వనమాడి కొండబాబు, నియోజకవర్గ టిడిపి ఇంచార్జులు పొత్తూరి రామరాజు, బొరగం శ్రీనివాస్, బడేటి రాధాకృష్ణ, వలవల బాబ్జీ, జడ్పీ మాజీ చైర్మన్లు కొక్కిరిగడ్డ జయరాజ్, జ్యోతుల నవీన్, రాష్ట్ర టిడిపి కార్యదర్శులు కోళ్ళ నాగేశ్వరరావు, గుత్తుల సాయి, తెలుగురైతు నర్సాపురం పార్లమెంట్ అధ్యక్షులు పాతూరి రామప్రసాద్ చౌదరి, తెలుగురైతు నాయకులు భూపతిరాజు తిమ్మరాజు, ఆకుల రామకృష్ణ, కుందుల వీర వెంకట సత్యనారాయణ, బొంతు శివసాంబిరెడ్డి, రుద్రరాజు సత్యనారాయణ రాజు, తమ్మినీడి నాగేశ్వరరావు, పాలా రామదాసు, వెలగల బుల్లి రామిరెడ్డి, పీతల సత్యనారాయణ, బొండాడు వేణుగోపాలరావు, నల్లా భాస్కరరావు, తాళ్ళూరి సత్య శ్రీనివాస్, నెక్కలపూడి రాజు, అనపర్తి వెంకట నారాయణ, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శులు బోళ్ళ వెంకటరమణ, గొలకోటి దొరబాబు, డిసిసిబి మాజీ చైర్మన్ ముత్యాల వెంకటరత్నం, టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు పాల్గొన్నారు.

## రైతు ద్రోహి జగన్ రెడ్డి: టిడిఎల్ పి ఉపనేత నిమ్మల రామానాయుడు

పాలకొల్లు శాసనసభ్యులు, టిడిఎల్ పి ఉపనేత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రైతు ద్రోహి జగన్‌రెడ్డి అని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటిరోజు నుండే దోపిడీ.. అరాచకం.. విధ్వంసం.. అజెండాగా జగన్ పాలన సాగుతోందని ఆయన ధ్వజమెత్తారు. తాడేపల్లి ప్యాలెస్‌కు కప్పం కడితేనే ఈ రాష్ట్రంలో ఏ వ్యవస్థ అయినా ముందుకు నడుస్తుందని, లేకుంటే విధ్వంసమేనని ఆయన ఆరోపించారు. సీడ్ ఉత్పత్తి చేసే హేచరీలు, ఫీడ్ ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలను తమ గుప్పిట్లో పెట్టుకోవడానికే జగన్‌రెడ్డి ఆక్వా బిల్లు తెచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీడ్,ఫీడ్ ధరలు ఆకాశాన్నంటితే.. రొయ్యల ధరలు మాత్రం పాతాళంలోకి పడిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టే ఆక్వా రంగం అభివృద్ధికి చంద్రబాబు పాలనలో చర్యలు తీసుకుంటే ఇప్పుడు జగన్ అసమర్థ విధానాల వల్ల ఆక్వా రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని నిమ్మల తెలిపారు. టిడిపి బిసి సెల్ అధ్యక్షులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ టిడిపి హయాంలో ఆక్వా రంగ అభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరించారు. నాణ్యత లేని సీడ్, అధిక ధరల ఫీడ్ కారణంగా నేడు ఆక్వారైతు నష్టాలు చవిచూడాల్సి వస్తోందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ అసమర్ధ విధానాలపై ఆక్వా రైతాంగం తిరగబడాల్సిన సమయం ఆసన్నమైందని కొల్లు రవీంద్ర చెప్పారు. సభాధ్యక్షురాలు తోట సీతారామ లక్ష్మి మాట్లాడుతూ.. రైతేరాజు అని, అటువంటి రైతు కష్టాల్లో ఉంటే సమాజం అధోగతి పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆక్వా రైతుల కష్టాలతో ఆర్థిక సంక్షోభం తలెత్తుతోందని ఆయన చెప్పారు. రైతుల పక్షాన టిడిపి దశలవారీగా పోరాటాలకు సిద్ధ ంగా ఉందని ఆమెచెప్పారు. ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ.. రైతుల ను దెబ్బతీయడమే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం పాలసీలు రూపొందిస్తోం దని మండిపడ్డారు. పాదయాత్రలో ఆక్వా రైతాంగా నికి అనేక హామీలిచ్చిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అనేక ఆంక్షలు విధించి ఆక్వా రైతాంగాన్ని నిండాముంచాడని మండిపడ్డారు. నాణ్యమైన సీడ్ లేదు.. ఫీడ్ లేదు.. విద్యుత్ లేదు.. మరి ఆక్వాసాగులో రైతు ఎలా ముందుకు వెళ్ళాలి? అని ఆయన నిలదీశారు. ఆక్వాజోన్.. నాన్‌ఆక్వా జోన్ అంటూ నిబంధనల పేరిట సబ్సిడీల ఎత్తివేతకు ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆయన మండిపడ్డారు.

### వినుకొండను మాఫియాలకు అడ్డాగా మార్చిన ఘనుడు

# నటబ్రహ్మ



- పేదల ఇళ్లస్థలాల పేరుతో రూ.18 కోట్ల దోపిడీ
- రూ.700 కోట్ల విలువైన ఎన్ఎస్ పి భూములపై కన్ను
- అడుగడుగునా భూదందా, రియల్ ఎస్టేట్ వ్యాపారం
- బ్రోకర్లతో ఇసుక మాఫియా... నెలకు రూ.6కోట్లు హాంఫట్
- గిరిప్రదక్షణ రోడ్డుచుట్టూ బొల్లా రియల్ ఎస్టేట్ మాఫియా
- రేషన్ బియ్యం నుంచి బార్లదాకా అన్నింటా బినామీలే!

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

వేషధారణ, ఆహార్యం, హావాభావాలు చూసిన వారెవరైనా ఆహా ఎంత పెద్దమనిషి... అనవసరంగా ప్రతిపక్షాలు ఆడిపోసుకుంటున్నాయని అపార్థం చేసుకుంటారు. నిజజీవితంలో ఆయన రూటే సపరేటు. కల్లాకపటం తెలియని వినుకొండను మాఫియాలకు అడ్డాగా మార్చి కోట్లు కొల్లగొడుతున్న ఆ పెద్ద మనిషి ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు. పేదల ఇళ్లస్థలాల నుంచి వారుతినే చౌక బియ్యం వరకు, ఇసుక మాఫియా నుంచి భూదందాల వరకు అన్నింటా తానై వ్యవహరిస్తూ అవినీతి సామ్రాజ్యానికి అనకొండలా మారారు వినుకొండ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని పేదల భూములను లాగేస్తూ వందల కోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగిస్తున్న అక్రమార్కుడాయన. తన చేతికి మంటి అంటకుండా ఒక్కోవిభాగానికి ఒక్కో బ్రోకర్‌ను ఏర్పాటుచేసుకొని వ్యవస్థీకృత అవినీతికి తెరలేపారు. తమ అక్రమ కార్యకలాపాలకు అడ్డుపడ్డ అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ పబ్బం గడుపుకుంటున్న మాఫియా సామ్రాజ్యాధినేత బొల్లా బ్రహ్మనాయుడు నిజస్వరూపాన్ని మీ ముందుకు తెస్తోంది చైతన్యరథం.

## జగనన్న కాలనీల పేరుతో రూ.18 కోట్ల దోపిడీ!

వినుకొండకు 10కిలోమీటర్ల దూరంలోని వెంకుపాలెం శివార్లలో ఆవాస యోగ్యంకాని 120 ఎకరాల పనికిరాని తన భూమిని ఎకరా 18లక్షల రూపాయలకు జగనన్న కాలనీ కోసం ప్రభుత్వానికి అంటగట్టి భారీఎత్తున అవినీతికి పాల్పడ్డాడు. కేవలం 4లక్షల రూపాయల విలువచేసే ఆభూమిని 18లక్షలకు ప్రభుత్వానికి అప్పగించి 18 కోట్లరూపాయల ప్రభుత్వ సొమ్ము కొట్టేశారు. నియోజకవర్గ అభివృద్ధిపై శ్రద్ధ పెట్టకుండా సొంత భూములకు రేటు పెంచుకునేందుకు తన తెలివితేటలను చూపించి పేదల కోసమంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని కూడా ఆదాయవనరుగా మార్చుకున్నారు.

## ఇసుక దందాతో రోజుకు రూ.6కోట్లు

గుండ్లకమ్మ నుంచి ప్రతిరోజు 200 ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా తరలించేస్తున్నారు. ఎమ్మెల్యే అనుచరు డైన ములకలూరు సర్పంచ్ బాబు, రామిరెడ్డి, దద్దాల వీరయ్య, దాన్ చౌదరి అనే వారి యథేచ్ఛగా అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్నారు.

ప్రస్తుతం వినుకొండలో ట్రాక్టర్ ఇసుక 10వేల రూపాయలకు విక్రయిస్తున్నారు. ఈ విధంగా ప్రతిరోజూ 20లక్షల రూపాయల చొప్పున నెలకు 6కోట్లరూపాయలు దోచుకుంటున్నారు. గుండ్లకమ్మ నదితో పాటు దగ్గరలో ఉన్న వాగుల్లో ఇసుక అక్రమంగా తరలించి విక్రయించేందుకు తన ఇసుక మాఫియా టీంని ఏర్పాటు చేసుకొని యదేచ్ఛగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇసుక దందా చేస్తున్నాడు.

## అధికారం అండతో యథేచ్ఛగా రియల్ వ్యాపారం

వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు రాజకీయాన్ని అడ్డంపెట్టుకొనిచేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా సాగుతోంది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే వినుకొండ పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో ప్రముఖ కాంట్రాక్టర్ విసి నరసింహారెడ్డి, తెనాలికి చెందిన వ్యాపారుల మధ్య సుమారు పది ఎకరాల భూ వివాదాన్ని బెదిరించి చౌకబారుగా కొట్టేసి ఒక్కసారిగా 40కోట్ల రూపాయల లబ్ధిపొందారు. ఆయన తన బినామీలతో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను బినామీ పేర్లతో ఆక్రమించి, వెంచర్లు వేయిస్తూ వందల కోట్లు గడిస్తున్నాడు. వెల్లటూరు రోడ్డులో 18 ఎకరాల పోరంబోకు భూమికిట్టాలు సృష్టించి అనుచరుల పేర్లు రాయించుకున్నారు. ఈపూరు మండలంలో 32ఎకరాల భూమిని ఎమ్మెల్యే దగ్గరుండి అన్యాక్రాంతం చేశారు. జల్లపాలెం వద్ద రైతులను భయపెట్టి తక్కువ రేటుకు 30 ఎకరాలు కొనుగోలు చేశారు. వినుకొండ పట్టణానికి ఆనుకుని ఉన్న 8 ఎకరాలు ప్రభుత్వ భూమిని రికార్డులు తారుమారు చేసి మింగేశారు.

బొల్లాపల్లి మండలంలో 132 ఎకరాలు ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులు, అనుచరుల పేర్ల మీద రాయించుకున్నారు. వెల్లటూరు రోడ్‌లోని వినుకొండ కొండ చుట్టూ ఉన్న వివాద భూములను తన అనుయాయులతో రౌడీయిజం చేసి తక్కువ రేటుకు కొనుగోలు చేస్తూ వెంచర్లువేసి రియల్ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు.

రామలింగేశ్వరస్వామి ఘాట్ రోడ్డు నిర్మాణం అంటూ కొండచుట్టూ గిరి ప్రదక్షణ రోడ్డు ను పట్టణ పురపాలక సంఘం నిధులతో ఏర్పాటు చేసి తన భూములకు విలువ పెంచుకొని విల్లాస్, టవర్స్ నిర్మిస్తూ కోట్లకు పడగలెత్తాడు. గిరిప్రదక్షిణ రోడ్డు చుట్టూ భూములను చౌకగా లాగేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరతీశాడు.

## 700 కోట్ల ఎన్ఎస్ పి భూములపై కన్ను

ఎన్ఎస్ పి కాలనీకి చెందిన 22.18 ఎకరాల విలువైన స్థలాన్ని అడ్డదారుల్లో తన అనుయాయులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ భూమి విలువ సుమారు 700 నుంచి 1000 కోట్ల రూపాయల వరకు ఉంది. పట్టణ నడిబొడ్డున 4.5ఎకరాల అత్యంత విలువైన భూమిని కొట్టేసేందుకు ఇండోర్ స్టేడియం చుట్టూ ప్రహరీగోడ కూలదోశారు. డిగ్రీ కాలేజి భూమిని కబ్జాచేసే ప్రయత్నం చేస్తున్నారు. తన తిరుమల హాస్పటల్ రోడ్డు కోసం ఆర్యవైశ్యులు పెనుగొండ శ్రీనివాసరావు, సుబ్బారావులకు చెందిన 11 సెంట్లలో ఉన్న పెట్రోలు బంకును కొట్టించేసి సుమారు 40లక్షల రూపాయలతో రోడ్డు వేయించుకున్నాడు.

**మాఫియా సామ్రాజ్యాధినేత ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు**

వివరాలు 9వ పేజీలో..

# పడకేసిన పక్కా ఇళ్ల పథకం

- పక్కా ఇళ్ల పథకానికి రాష్ట్రం ఇచ్చే నిధులేమీలేవు
- రూ.1.80 లక్షలూ కేంద్రమే ఇస్తోంది
- మేం అధికారంలోకి రాగానే పేదల సొంతింటి కల నెరవేరుస్తాం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు



అమరావతి, నవంబరు 14(చైతన్యరథం): తాము అధికారంలోకి రాగానే పేదల అభిరుచులకు అనుగుణంగా పక్కా ఇళ్ళు నిర్మించి, వారి సొంతింటి కల నెరవేరుస్తామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు చెప్పారు. సోమవారం ఆయన జూమ్ సమావేశంలో విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... రాష్ట్రంలో పేదవాడి పక్కా ఇళ్ల నిర్మాణం పూర్తిగా పడకేసింది. ఎన్నికలకు ముందు వైసీపీ నాయకులు ఇంటింటికి తిరిగి ఇల్లు లేని ప్రతి పేదవాడికి నవరత్నాలు పథకం కింద 5 సంవత్సరాల్లో పాతిక లక్షల ఇళ్లు నిర్మిస్తామని ఊదరగొట్టారు. ఈ మూడున్నరేళ్లలో ఈప్రభుత్వం పూర్తి చేసిన ఇళ్లు 60 వేలు కూడా లేవు. మిగిలిన ఏడాదిన్నర కాలంలో అధికార యంత్రాంగం పక్కా గృహాల పథకం పట్ల అంతగా శ్రద్ధ పెట్టే అవకాశంలేదు. ప్రభుత్వం వచ్చినప్పటి నుండి కాకమ్మ కబుర్లు చెబుతూ, ప్రజల్ని మభ్యపెడుతూ, మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటోందే తప్ప ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ప్రభుత్వం చెప్పిన దానికి, చేసిన దానికి ఎక్కడా పొంతన లేదు. పక్కా గృహ నిర్మాణానికి 28,30,000 ఇళ్లులేని పేదలుంటే, 80 వేల ఇళ్లు కూడా పూర్తి చేయలేదు. 2019-20 బడ్జెట్‌లో పక్కా ఇళ్లకు రూ.3,600 కేటాయించి, రూ.760 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 2020-21లో రూ.3,690 కోట్లు కేటాయించి, రూ.1,141 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పేదల పక్కా ఇళ్ల నిర్మాణంపై జగన్ ప్రభుత్వం ఆసక్తి చూపడంలేదు. టీడీపీ హయాంలో బ్రహ్మాండంగా ఉన్న గృహ నిర్మాణ పథకం నేడు కుదేలైంది. పక్కా గృహాలకిచ్చే రూ.లక్షా 80 వేలల్లో, లక్షా 50వేలు కేంద్రం, రూ.30 వేలు ఉపాధి హామీ పథకం డబ్బులు ఇస్తోంది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నుంచి పేదల ఇళ్లకు వస్తున్న సాయం గుండుసున్నా. వైసీపీ ప్రభుత్వం కాకమ్మ కబుర్లు చెబుతోంది. ఇచ్చిన మాట నిలబట్టుకోవాలనే ఆలోచన వైసీపీ ప్రభుత్వానికి కించెత్తు కూడా లేదు. 25లక్షల ఇళ్ల హామీ ఇచ్చారు. హామీ హామీగానే మిగిలింది. పేదలు సొంత ఇళ్ల కోసం ఆతృతాగా ఎదురుచూస్తున్నారు. వారి ఆశలు అడియాశలే.

## రూ.వేల కోట్ల ప్రభుత్వ సొమ్ము స్వాహా

ముఖ్యంగా మూడో ఏడాది ఇళ్ల స్థలాల పంపిణీ పేరుతో పెద్ద ప్రకటనలు చేశారు. ఒక ఎకరా రూ.3 నుంచి రూ.6 లక్షల వరకు ధర పలికే భూములను రూ.20 నుంచి రూ.60 లక్షల ధరకు వేల ఎకరాల ప్రైవేటు భూముల సేకరించి వైసీపీ ఎంపీలు, మంత్రులు స్వాహా చేశారు. ఈ విషయంలో వైసీపీ నాయకులు దళారులుగా మారారు. పేదల పేరు చెప్పి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని స్వాహా చేశారు. పేదల స్థలాల పేరుతో వైసీపీ సాగించిన ధన యజ్ఞం వేల కోట్ల రూపాయల్లో ఉంది. ఎక్కడో జనావాసాలకు దూరంగా 5 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఇంటి స్థలాలు ఉన్నాయి. జగన్ సెంటు స్థలం ఇచ్చారు, అందులో అభిరుచులకు అనుగుణంగా ఇళ్లు నిర్మించుకోమని జగన్ ప్రభుత్వం చెబుతోంది. డిజైన్లు ఇచ్చి ఆ డిజైన్ లో మాత్రమే ఇళ్లు నిర్మించుకోవాలంటున్నారు. ఎవరైనా తన సొంత ఇంటిని అభిరుచులకు, ఆలోచనలకు అనుగుణంగా నిర్మించుకోవాలని కోరుకుంటారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో దాదాపు 11లక్షల ఇళ్ళ నిర్మాణాలను పూర్తిచేశాం. టిడ్కో ద్వారా మరో 2 లక్షల 12వేల ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేయగలిగాం. అన్ని లక్షల ఇళ్ల నిర్మాణం చేయగలిగిన ప్రభుత్వం ఆ కాలంలో బహుశ ఎక్కడా లేదు. దేశంలోని పలు రాష్ట్రాల అధికారులు, నాయకులు వచ్చి గృహ నిర్మాణ పథకం అమలు తీరును చూసి ప్రశంసించారు. టీడీపీ హయాంలో బహుళ అంతస్తుల్లో అందమైన ఇళ్లు నిర్మించి ఇచ్చాం. సమాజ హితం కోరేవారందరూ సంతోషపడ్డారు. వైసీపీ ప్రభుత్వం నిర్మాణాలు పూర్తి చేసుకున్న టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు ఇంత వరకు అప్పగించలేదు. అనేకచోట్ల ఆగిపోయిన నిర్మాణపనులు ఈరోజుకూ ప్రారంభం కాలేదు. ప్రారంభమైన గృహ నిర్మాణాలు నత్తనడకన నడుస్తున్నాయి. వీటన్నింటికి జగన్ సమాధానం చెప్పాలి. గత ప్రభుత్వ హయాంలో పూర్తి చేసిన ఇళ్లను లబ్దిదారుకు ఇప్పటికీ ఇవ్వలేదు. ఈ సంవత్సరంలో ఇళ్లను పూర్తి చేసుకున్నవారికి బిల్లులు ఇంత వరకు రాలేదు. సొంత స్థలాలుండి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వ సహాయం చేయమని కోరినవారికి ఈ ప్రభుత్వం సహాయం చేయడంలేదు. తెలుగుదేశం హయాంలో కేంద్రం ఇచ్చే రూ.లక్షా 50వేలు ఆర్థిక సాయానికి అదనంగా లక్ష రూపాయలు చేర్చి సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుంటామంటే రూ.2 లక్షల 50వేలు సహాయం చేశాం. గృహ నిర్మాణ శాఖామంత్రి జగనన్న కాలనీలవైపు తొంగి చూసిన దాఖలాలు లేవు. జగనన్న కాలనీలు భవిష్యత్తులో నిరర్థక ఆస్తులుగా మిగులుతాయే తప్ప ఎక్కడా అవి ఉపయోగపడవు. అందులో జీవనం సాగించలేం. ఊరికి దూరంగా ఉండే ఈ కాలనీల్లో నేటికీ మౌలిక వసతులు లేవు. నీటి సదుపాయం లేదు. ఎక్కడా రోడ్లు లేవు. నిర్మాణ కార్యక్రమాలు చేసుకుందామంటే సిమెంటు సక్రమంగా సరఫరా కావడంలేదు. ఇటుక, స్టీలు ధరలు ఐదు రెట్లు పెరిగిపోయాయి. ఒక్కొక్క ఇంటికి జగన్ ప్రభుత్వం ఇచ్చిన డిజైన్ ప్రకారం నిర్మించుకోవాలంటే దాదాపు రూ.5 లక్షలు కావాలి. లబ్ధిదారులు సమకూర్చుకోలేక సతమతమవుతున్నారు. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే తప్ప ఈ పేదల ఇళ్లనిర్మాణ పథకం ముందుకు వెళ్లే అవకాశమే లేదు. మళ్లీ మేం అధికారంలోకి వస్తాం, గృహ నిర్మాణ పథకాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తామని కాల్వ శ్రీనివాసులు హామీ ఇచ్చారు.

# జగన్‌రెడ్డి హాలిడే తీసుకోవడమే మిగిలింది!

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**అమరావతి (చైతన్యరథం), నవంబర్ 14:** పవర్ హాలిడే, క్రాప్ హాలిడే, ఇప్పుడు ఆక్వా హాలిడే... ఇక జగన్‌రెడ్డి హాలిడే తీసుకోవడం మాత్రమే మిగిలివుందని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆక్వా రంగాన్ని ఉద్ధరిస్తానని నమ్మించి జగన్‌రెడ్డి ఆక్వారైతులను దగా చేసారని దుయ్యబట్టారు. వైసిపి ప్రభుత్వ అసమర్థతతో ఆక్వా రంగం సంక్షోభంలోపడింది. పెరిగిన విద్యుత్‌ఛార్జీలు, దాణా ఖర్చులు, నిర్వహణ ఖర్చులతో ఆక్వా రైతులు కుదేలయ్యారు. వంద కౌంట్ కిలో రొయ్య ఉత్పత్తి కి రూ.270 ఖర్చవుతుంటే కనీసం రూ.200కూడా రాక రైతులు ఆక్వా హాలిడే ప్రకటిస్తున్నారు. కొత్త చట్టాల పేరుతో ఆక్వా రైతులను, ప్రాసెసింగ్ ప్లాంట్స్ నిర్వహిస్తున్న వారిని వేధిస్తూ వైసిపి నేతలు కోట్లు దండుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ఆక్వా రైతులను ఆదుకోవాలి. జోన్‌తో సంబంధం లేకుండా ఆక్వా రైతులందరికి యూనిట్ విద్యుత్‌ని రూ.1.50కే అందించాలి. దాణా, ఇతర సామాగ్రిని రాయితీకి ఇవ్వాలి. మద్దతు ధర ప్రకటించాలని లోకేష్ డిమాండ్ చేశారు.



# ఏ క్షణంలోనైనా జగన్, వీసారెడ్డు

# జైలుకు వెళ్లే అవకాశం



- ఢిల్లీ లిక్కర్ స్కాం వెనుక ఈ ఇద్దరి హస్తం
- ఈ ఇద్దరికి టీడీపీ 10 ప్రశ్నలు
- మద్యం పేరుతో రాష్ట్రంలో రూ.4 లక్షల కోట్ల దోపిడీ
- కంపెనీలే లేని అదాన్ డిస్టిలరీకి వేల కోట్ల కాంట్రాక్టులు
- శరత్ చంద్రారెడ్డిని బలిపశువును చేసిన వీసారెడ్డి
- ఈ ఇద్దరిని నమ్ముకున్నవాళ్లు జైలుకే
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు

అమరావతి, నవంబరు 14(చైతన్యరథం): ఢిల్లీ లిక్కర్ స్కాం లో దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ, దేశ ప్రజలంతా తమ వేళ్లను తాడేపల్లి ప్యాలెస్, వీసారెడ్డి వైపే చూపిస్తున్నారని, దీనికి సీఎం జగన్మోహన్ రెడ్డి, విజయసాయిరెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... శాండ్, ల్యాండ్, వైన్, మైన్‌ల నుంచి దోచుకున్న నల్ల ధనాన్ని జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి ఇతర రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టి అక్రమ వ్యాపారాలు చేస్తున్నారు. విజయసాయిరెడ్డి ఒక్కరే జగన్‌రెడ్డికి సంబంధించిన రూ.లక్ష కోట్ల విలువ చేసే వ్యాపారాలను పర్యవేక్షిస్తున్నారు. ఇది నిజం కాకపోతే విజయసాయిరెడ్డి నోరు విప్పాలి. తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయి.

## 8 జోన్లు వెనుక వీసారెడ్డి హస్తం

ఢిల్లీలో 32 జోన్లు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఏ వ్యక్తీ 2 జోన్లకు మించి మద్యం వ్యాపారం చేయ కూడదు. శరత్ చంద్రారెడ్డి నిబంధనలకు విరుద్ధంగా, లంచాలు పెట్టి 8జోన్లను స్వాధీనం చేసుకుని, మద్యం వ్యాపారం చేస్తున్నారు. విజయసాయిరెడ్డి ఢిల్లీలో కూర్చుని వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, మద్యం వ్యాపారాలు చేయడంలో బిజీ అయ్యారు. లంచాలతో వ్యవస్థల్ని తన గుప్పెట్లో పెట్టుకోవడం విజయసాయిరెడ్డికి వెన్నతో పెట్టిన విద్య.

## శరత్ చంద్రారెడ్డిని బలిపశువు చేసిన వీసారెడ్డి

కంటికి కనిపించని వ్యక్తుల పేరుమీద కాంట్రాక్టులు తీసుకుని విజయసాయిరెడ్డి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. జగన్‌రెడ్డి 2019ఆగస్టులో నూతన మద్యం పాలసీని తెచ్చారు. కానీ, అంతకు ముందే అదాన్ డిస్టిలరీ పేరు మీద వేల కోట్ల మద్యం వ్యాపారానికి కాంట్రాక్టులు ప్రభుత్వం ఇచ్చింది. అదాన్ డిస్టిలరీ పేరుతో చేస్తున్న కల్తీ మద్యం వ్యాపారంలో వచ్చే ప్రతి రూపాయి తాడేపల్లి ప్యాలెస్ కే వెళుతోంది. ముప్పిడి అనిరుద్‌రెడ్డి, ఐశ్రీనివాస్ కాశిచాయానులు విజయసాయిరెడ్డి అల్లుడు పెనాక రోహిత్‌రెడ్డికి ముఖ్య అనుచరులు. వారికి ఒక్క సీసా మద్యం ఉత్పత్తి చేసే అనుభవం, ఆర్థిక స్థోమత రెండూ లేవు. అల్లుడిని అడ్డు పెట్టుకుని వాళ్ల పేరుమీద విజయసాయిరెడ్డి చేస్తు న్న వ్యాపారం అని రుజువైంది. దీనికి సంబంధించిన ఆధారాలు మా వద్ద ఉన్నాయి.

## ఇప్పటి వరకు తాడేపల్లి ప్యాలెస్‌కి చేరిన రూ.4 లక్షల కోట్లు

రాష్ట్రంలో 3,000 ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా నెలకు రూ.9వేల కోట్ల జే బ్రాండ్స్ కల్తీ మద్యం వ్యాపారం చేస్తున్నారు.సంవత్సరానికి రూ.1,18,000 కోట్ల వ్యాపారం జరుగుతోంది. అధికారంలోకి రాగానే మద్యాన్ని నిషేధిస్తానని చెప్పిన జగన్‌రెడ్డి, అదే మద్యంతో లక్షల కోట్లు దోచుకుని, వాటిని తాడేపల్లి ప్యాలెస్‌కు తరలిస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక నేటికి సుమారు రూ.4 లక్షల కోట్ల విలువ చేసే మద్యాన్ని అమ్ముకుని, ప్రజలను దోచుకున్నారు. జగన్‌రెడ్డి ధన దాహానికి, కల్తీ లిక్కర్ తాగడం వల్ల రాష్ట్రంలో లక్షలాది మంది ప్రాణాలొదిలారు. ఏపీలో అమ్మే జే బ్రాండ్ మద్యం కల్తీదేనని ల్యాబ్ నివేదికలో వెల్లడైంది. ప్రభుత్వం దాన్ని పక్కనబెట్టి కల్తీ మద్యాన్ని రాష్ట్రంలో ఏరులై పారిస్తోంది. రాష్ట్రంలో సామాన్యుల దగ్గర ఎక్కడా రూ.2,000 నోటు కనిపించడంలేదని, అవన్నీ తాడేపల్లి ప్యాలెస్‌లోని ట్రంకు పెట్టెల్లో మూలుగుతున్నాయి. అన్ని రాష్ట్రాల్లో నగదు రహిత లావాదేవీలు మద్యం షాపుల్లో జరుగుతుంటే, ఏపీలో మాత్రం నగదు చెల్లింపులకు మాత్రమే ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. తద్వారా లక్షల కోట్లు తాడేపల్లికి తరలివెళుతున్నాయి.

## గంజాయికి అడ్డాగా ఏపీ

ట్రైడెంట్ కెమ్ ఫార్మా, అవంతిక కన్ స్ట్రక్షన్ కంపెనీలకు జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి కుటుంబ సభ్యులే ఓనర్లు. వారే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. విశాఖలోని పేదల భూములను విజయసాయిరెడ్డి దోచుకుంటున్నారు. ప్రజలను భయపెట్టి, వాళ్ల తలకు తుపాకులను గురిపెట్టి అక్రమంగా భూములను రాయించుకుంటున్నారు. ఈ విధంగా సంపాదించిన నల్ల ధనాన్ని వేరే రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టి, అక్రమ వ్యాపారాలతో లక్షలకోట్లు దోచుకుంటున్నారు. విజయసాయిరెడ్డి,జగన్‌రెడ్డి, వైసీపీ నాయకుల ధనదాహం వల్ల,ఏపీ పరువుపోయింది. గంజాయికి ఏపీ అడ్డాగా మారింది. గంజాయి రవాణాలో ఏపీ నంబర్ వన్ స్థానంలో నిలిచింది. వైసీపీ నేతలు విశాఖ కేంద్రంగా గంజాయి పంట పండిస్తున్నారు. వైసీపీ నాయకుల ధన దాహం ఈ రాష్ట్రానికి శాపంగా మారింది. డ్రగ్స్, గంజాయికి జగన్‌రెడ్డి ప్రభుత్వం ఊతమిచ్చి ప్రోత్సహిస్తోంది.

## ఆ రెడ్ల వల్ల పోయిన ఏపీ పరువు

ఈ విషయాల్లో జగన్‌రెడ్డికి, విజయసాయిరెడ్డికి సంబంధంలేదంటే విలేకరుల సమావేశం ద్వారా బహిరంగంగా రాష్ట్ర ప్రజలకు సమాధానంచెప్పాలి.మద్యం పై దోచుకున్న రూ.4,18,000 కోట్లు ఎక్కడికి తరలించారో సీఎం నోరు విప్పాలి. సీఎం చెప్పలేకపోతే తమ ఎక్సైజ్ శాఖ మంత్రి లేదా సకలశాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి లేదా సంబంధితశాఖ అధికారులతో ప్రజలకు సమాధానం చెప్పించాలి. జగన్మోహన్ రెడ్డి, విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల వల్ల రాష్ట్రం పరువు మంట గలిసింది. ఢిల్లీ లిక్కర్‌స్కాం, ఏపీలో జరుగుతున్న కల్తీ మద్యం వ్యాపారంపై

(మిగతా వివరాలు 0వ పేజీలో)

## ఏ క్షణంలోనైనా జగన్, విజయసాయి జైలుకు వెళ్లే అవకాశం

ఢిల్లీ లిక్కర్ స్కాంలో జగన్‌రెడ్డి, విజయ సాయి రెడ్డి ఏ క్షణంలోనైనా జైలుకెళ్లే అవకాశం ఉంద న్నారు. ఈడీ రిమాండ్‌లో ఉన్న శరత్ చంద్రారెడ్డి వాస్తవాలు చెబుతారు. విజయసాయిరెడ్డి జైలుకెళ్ల డానికి సిద్ధంగా ఉండాలి. ఓ బాధ్యత గల ఎంపీగా ఉండి, ఢిల్లీలో రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయ కుండా, జేబులు నింపుకునే పనుల్లోనే విజయ సాయిరెడ్డి ఉన్నారనడానికి ఢిల్లీ లిక్కర్ స్కాం ఒక నిదర్శనం. నమ్ముకున్నవారిని జగన్‌రెడ్డిని, విజయ సాయిరెడ్డి తమతో జైలుకు తీసుకెళ్లడం ఖాయం. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అరబిందోఫార్మా యజమానులు, తమ కుటుంబ సభ్యులుగతంలో ఏనాడూ మద్యం వ్యాపారాలు చేయలేదు. వీళ్లను అడ్డు పెట్టుకుని విజయసాయిరెడ్డి ఢిల్లీలో మద్యం వ్యాపారాలు చేశాడు. విజయసాయిరెడ్డి అల్లుడు రోహిత్‌రెడ్డి అన్నయ్య పెనాక శరత్ చంద్రారెడ్డి విజయసాయిరెడ్డి ధన దాహానికి బలయ్యారు.





# సిఐడి కార్యాలయానికి టివి5 మూర్తి

## పట్టాభితోపాటు ప్రముఖుల సంఘీభావం

మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 14: ఎంపి రఘురామకృష్ణంరాజుపై సిఐడి పోలీసులు పెట్టిన కుట్రకేసులో భాగస్వామిగా చేర్చిన టివి 5 మూర్తి విచారణ నిమిత్తం మంగళగిరిలోని సిఐడి కార్యాలయానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు, పలువురు అమరావతి జెఏసి నేతలు మూర్తికి సంఘీభావంగా ఆయన వెంట సిఐడి కార్యాలయం వద్దకు చేరుకున్నారు. మూర్తిపై అక్రమ కేసును నిరసిస్తూ నల్లజెండాలతో ప్రదర్శన నిర్వహించారు. కాగా, సిఐడి కార్యాలయంలో సిసి కెమెరాలు అమర్చకుండా తనను విచారించడానికి వీల్లేదని మూర్తి న్యాయవాదులు వాదించడంతో అర్థంతరంగా తొలిరోజు విచారణ ముగిసింది. అయితే సిసి కెమెరాలు అమర్చామని సాయంత్రం మూర్తికి సమాచారం అందించిన సిఐడి పోలీసులు... మంగళవారం నాడు మరోమారు విచారణకు రావాల్సిందిగా సమాచారం పంపారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించే గళాలను నొక్కేందుకే సిఐడితో తప్పుడు కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. టివి 5 మూర్తికి ఎటువంటి హాని తలపెట్టినా సిఐడి పోలీసులు చట్టపరంగా తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# మాఫియా సామ్రాజ్యాధినేత బ్రహ్మనాయుడు

పల్నాడులో ప్రశాంతతకు పెట్టింది పేరైన వినుకొండను బ్రహ్మనాయుడు ఎమ్మెల్యే అయిన తర్వాత మాఫియాల రాజ్యంగా మార్చేశాడు. భూ మాఫియా, రేషన్ మాఫియా,మద్యం మాఫియా, ఇసుక మాఫియాలను నడుపుతూ కోట్లాదిరూపాయల అక్రమార్జనకు తెరలేపారు.

**రేషన్ బియ్యం :** పేదలకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని మూడో కంటికి తెలియకుండా దారి మళ్ళించేందుకు కొప్పెర్ల దేవదాసును నియమించారు. ఇతనే సర్పంచ్‌గా పనిచేస్తూ రేషన్ బియ్యం మాఫియాను నడుపుతున్నాడు. ఇక్కడి నుంచి తెలంగాణాకు అక్రమంగా బియ్యం సరఫరా చేస్తూ లక్షల్లో ఆర్జిస్తున్నారు. వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి, ఈపూరు, శావల్యాపురం, నూజెండ్ల, వినుకొండ మండలాల్లో అక్రమ రేషన్ మాఫియా నడిపేందుకు బొల్లా బ్రహ్మనాయుడు ఒక కోటరిని ఏర్పాటు చేసుకొని మూడేళ్లగా రేషన్ మాఫియా సాగిస్తూ కోట్లాది రూపాయలు గడిస్తున్నారు.

**మద్యం మాఫియా :** పొరుగున ఉన్న తెలంగాణా నుంచి పెద్ద ఎత్తున అక్రమ మద్యాన్ని దిగుమతి చేసుకుని అమ్మే బాధ్యతను వెంకట్రామిరెడ్డి అప్పగించారు. నెలకు రూ.20 లక్షలకు పైగా ప్రత్యేక సూట్ కేసులో బ్రహ్మనాయుడు ఇంటికి తరలిస్తుంటారు. నియోజకవర్గంలోని బార్లన్నీ ఎమ్మెల్యే కనుసన్నల్లోనే ఉంటాయి. రాత్రయ్యేసరికి లెక్కలు చూసి వాటా ఎమ్మెల్యే ఇంటికి పంపడంలో లేటయితే ఎట్టి పరిస్థితిలోను సహించరు. తాజాగా ప్రభుత్వం నిర్వహించిన బార్ల టెండర్లలో కూడా బెదిరింపులకు పాల్పడి తన అనుచరులకే టెండర్ దక్కేలా చక్రం తిప్పాడు రియల్టర్ బ్రహ్మనాయుడు. ప్రభుత్వ మద్యం షాపుల్లో తన బినామీ వర్గీయులను చేర్చి మండలానికి 20 బెల్ట్ షాపులు పెట్టించి మద్యం మాఫియాతో కోట్లు గడిస్తున్నారు.

**ఇసుక మాఫియా:** గుండ్లకమ్మ నుండి, ములకలూరు, పిట్టంబండ ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలను నిర్వహించే బాధ్యత స్థానిక వైసీపీ నేతలకు అప్పగించి 50పైసలు వాళ్లకు, మరో 50పైసలు ఎమ్మెల్యే ఇంటికి పంపించేలా ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజూ 200 ట్రాక్టర్లకుపైగా ఇసుకను అనధికారికంగా విక్రయిస్తూ నెలకు ఆరుకోట్ల రూపాయలు గడిస్తున్నారు.

**భూ మాఫియా:** వినుకొండలో వెల్లటూరు రోడ్డులో 4 ఎకరాల వివాదాస్పదమైన భూమిని స్వాధీనం చేసుకుని అధికారులపై ఒత్తిడి తెచ్చి రికార్డులు తారుమారు చేశారు. ఈ భూమి ధర పెంచడానికి ప్రభుత్వ ధనంతో ఆగమేఘాల మీద రహదారులు కూడా ఏర్పాటు చేశారు. ఇక్కడ అపార్ట్‌మెంటు కట్టేందుకు పనులు కూడా మొదలుపెట్టారు. ఎవరైనా రైతుల భూములకు పాస్‌బుక్ ఇవ్వాలన్నా, ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నా బొల్లా బినామీలు ప్రత్యేకమైన రేటు నిర్ణయించారు. బొల్లాపల్లి మండలంలో 10వేల ఎకరాల్లో పాస్‌బుక్‌లు ఇప్పించి ఒక్కో రైతుల నుంచి ఎకరాకు రూ.10 వేలు వసూలు చేశారు. నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేయించడం,ప్రభుత్వ భూములకు పాస్‌బుక్‌లు ఇప్పించడం, ఆ భూములను బ్యాంకులో పెట్టి రుణాలు తెచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి దారిమళ్లించడం బొల్లా బ్రహ్మనాయుడుకు వెన్నతో పెట్టిన విద్య. మండలానికో మాఫియా ముఠాలను ఏర్పాటు చేసుకుని రైతుల భూముల్లో వాలిపోతున్నారు. తక్కువ ధరకు అమ్మాలంటూ బెదిరింపులకు దిగుతున్నారు, లేదంటే అధికార బలాన్ని ప్రయోగిస్తున్నారు. బొల్లాపల్లిలో రెవెన్యూ అధికారుల సహకారంతో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి అత్యంత విలువైన భూమిని తనతోపాటు, అనుచరుల పేరుమీద మ్యుటేషన్ చేయించుకున్నారు.

## ఏ క్షణంలోనైనా జగన్, వీసారెడ్డి

# జైలుకు వెళ్లే అవకాశం

బహిరంగ చర్చకు టీడీపీ అన్నివేళలా సిద్ధంగా ఉంది. దమ్ముంటే జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి చర్చకు రావాలి. ఢిల్లీ లిక్కర్ స్కాంలో దర్యాప్తు సంస్థలు అప్రమత్తంగా వ్యవహరించాలి. దీని వెనక ఏపీలో దాక్కుని ఉన్న గుంట నక్కల్ని కూడా త్వరగా గుర్తించి, వాళ్లను తక్షణమే అరెస్టు చేయాలి. ఈ స్కాంలో అసలైన ముద్దాయిలకు శిక్ష పడేవరకు టీడీపీ పోరాటం చేస్తుంది.

### జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డికి టీడీపీ 10 ప్రశ్నలు

1. దశల వారీ మద్యపాన నిషేధమని చెప్పిన మీరు దేశం మొత్తం మీ నాసిరకం మద్యం వ్యాపారాన్ని విస్తరించి వేల కోట్లు దండు కోవటం నిజమా, కాదా?
2. డిల్లీ లిక్కర్ స్కాంలో కింగ్ పిన్‌గా ఉన్న శరత్ చంద్రారెడ్డి మీకు, విజయసాయిరెడ్డికి అత్యంత సన్నిహితుడు కాదా?
3. శరత్ చంద్రారెడ్డి రూ.100 కోట్లకుపైగా లంచం ఇచ్చేందుకు సిద్ధపడ్డారంటే దాని వెనుక తాడేపల్లి ప్యాలెస్ హస్తం ఉన్న విషయం వాస్తవం కాదా?
4. ఢిల్లీలోని మొత్తం 32 జోన్లలో 8కిపైగా జోన్లు శరత్ చంద్రారెడ్డి దక్కించుకున్నాడంటే దానిలో మీ ప్రమేయం లేదంటారా?
5. అరబిందో సంస్థ పెట్టుకుని పద్దతిగా బ్రతుకున్న శరత్ చంద్రారెడ్డిని మీ అక్రమ సంపాదన కోసం బలి పశువును చేసింది నిజం కాదా?
6. ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక, మద్యం అక్రమ అమ్మకాల ద్వారా పోగేస్తున్న నల్ల ధనాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించి, ఇలాంటి అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతుండడం వాస్తవం కాదా?
7. శ్రీ అవంతిక, ట్రైడెంట్ కంపెనీలతో సంబంధం లేదని చెప్పే ధైర్యం జగన్‌రెడ్డి సహా ఏ వైసీపీ నేతకైనా ఉందా?
8. ఏపీలో లిక్కర్ పాలసీ ప్రకటించిన రెండు నెలల తర్వాత అంటే, 2019 డిసెంబరు 2న ఏర్పాటు చేసిన అదాన్ డిస్టిలరీస్‌కి ఆఫీస్ పెట్టక ముందే, డిస్టిలరీ ఏర్పాటు కాకముందే వేల కోట్ల విలువైన కాంట్రాక్టులు కట్టబెట్టడం వెనుక జగన్‌రెడ్డి హస్తం లేదంటారా?
9. మద్యం షాపుల్లో త్వరలోనే డిజిటల్ చెల్లింపుల్ని అమలుచేస్తామని న్యాయస్థానానికి చెప్పి ఏడాది గడిచినా ఇంత వరకు అమలు చేయక పోవటం వెనుక అక్రమలావాదేవీలు లేవని చెప్పగలరా?
10. ఒక్క విషపు చుక్క బిందెడు పాలను నాశనం చేసినట్లు రాష్ట్రంలోని మద్యం డిస్టిలరీలన్నిం టినీ చేతుల్లో పెట్టుకుని, కల్తీ మద్యంతో వేల కోట్లు వెనకేసుకుంటూ మహిళల తాళిబొట్లు తెంపటం వాస్తవం కాదా? అని బొండా ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు.

# రాష్ట్ర భవిష్యత్ కోసం జగన్ బాధితులంతా కలసిరండి!

- అటువంటి వారికి టిడిపిలో సముచితస్థానం కల్పిస్తాం
- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్
- లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపినేత వేణు





మంగళగిరి(చైతన్యరథం),నవంబర్ 14: తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నేత, ఎమ్మెల్యే ఆర్కే ప్రధాన అనుచరుడు గొర్ల వేణుగోపాల్‌రెడ్డి వందలాది వైసిపి కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, టిడిపి యువనేత నారా లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. తాడేపల్లి శుభమస్తు కన్వెన్షన్ హాలులో వందలాది కార్యకర్తలతో కలిసి వేణుగోపాల్‌రెడ్డి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అంతకుముందు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అనుచరులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ మాట్లాడుతూ... దారితప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు అందరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. ప్రధాని ముందు తాడేపల్లి ప్యాలస్ పిల్లి మియావ్ మియావ్ అంది, సార్.. సార్ అనడం తప్ప సాధించింది ఏమి లేదని ఎద్దేవాచేశారు. ప్రత్యేక హెూదా, రైల్వే జోన్, విశాఖ ఉక్కు, కడప స్టీల్ ప్లాంట్ గురించి ఒక్కమాట మాట్లాడలేదన్నారు.ఎన్నికల ముందు ఊరంతా తిరిగి ముద్దులు పెట్టాడు. ఇప్పుడు ప్రజల్ని బాదడమే పనిగా పెట్టుకున్నాడని అన్నారు. సిఎం నివాసంఉంటున్న తాడేపల్లి గంజాయికి అడ్డగామారిందని దుయ్యబట్టారు. సిఎం ఇంటి పక్కన మహిళలకు రక్షణ లేదు. గంజాయి మత్తులో సిఎం ఇంటికి కూత వేటుదూరంలో మృగాళ్లు అత్యాచారాలుచేస్తున్న దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తంచేశారు. వేణుగోపాల్ రెడ్డి, ఆయన అనుచరుల్ని మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. పార్టీలో వేణుగోపాల్‌రెడ్డికి గౌరవం దక్కుతుంది. ఆయనకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. వేణుగోపాల్‌రెడ్డి జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆర్కే బాధితుడని తెలిపారు.



## జగన్ పాలనలో మోసపోయిన రెడ్లు!

2019 ఎన్నికల్లో వైసిపిని గెలిపించడానికి ఎంతో మంది వేణు గోపాల్ రెడ్లు త్యాగాలు చేసారు. జగన్ మోహన్ రెడ్డిని సీఎం చెయ్యడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేణుగోపాల్‌రెడ్డి లాంటి వాళ్ళు ఎంతో కష్ట పడ్డారు. కానీ జరిగింది ఏంటి? బాగుపడింది ఎవరు? నష్టపోయింది ఎవరు?బాగుపడింది కేవలం నలుగురు రెడ్లు మాత్రమే...సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి. రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది వేణుగోపాల్ రెడ్లు తమ ఆస్తులను పోగొట్టుకొని ఆర్థికంగా చితికిపోయారు, వైసిపిలో వారికి కనీస గౌరవం లేదన్నారు. 151సీట్లలో గెలిపించడానికి వారు కృషి చేస్తే ఇప్పుడు జగన్‌మోహన్ రెడ్డి వారిని తాడేపల్లి ప్యాలస్ ఇంటి గేటు బయట బిచ్చగాళ్లలా నిలబెట్టారని దుయ్యబట్టారు. కనీసం సీఎం అపాయింట్మెంట్ కూడా లేని వేణుగోపాల్‌రెడ్లు ఎంతో మంది ఉన్నారన్నారు. వారంతా జగన్‌మోహన్‌రెడ్డి గారిని నెత్తిన పెట్టుకుంటే ఆయన మీకు కనీస గౌరవం కూడా ఇవ్వలేదన్నారు. ఈ వేదికగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జగన్‌రెడ్డి బాధితులు వేణుగోపాల్‌రెడ్డి లాంటి వాళ్లకు క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నా. టిడిపి అందరి పార్టీ... అందరికి గౌరవం ఇస్తాం... అందరికీ సముచిత స్తానం ఇస్తామని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి బాధితులను అందరికి ఒకటే పిలుపు ఇస్తున్నా...మీరంతా తెలుగుదేశం పార్టీ లో చేరండి. రాష్ట్ర భవిష్యత్తు కోసం మీరంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వండి.. అందరిని మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నానని చెప్పారు.రాష్ట్రం బాగుపడాలి అంటే జగన్ పోవాలి...చంద్రబాబు రావాలని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆర్కే విధ్వంసం సృష్టిస్తున్నాడు. పేదల ఇళ్లు కూల్చడం ఆర్కే కి ఫ్యాషన్ గా మారింది. ఇప్పట్టంలో ఆర్కే విమానాశ్రయం ఏమైనా కడుతున్నాడా? ఊరుకి వెళ్ళడానికి 20 అడుగుల రోడ్డు ఉంటే పేదల ఇళ్లు కూల్చి ఊరిలో 120 అడుగుల రోడ్డు ఎందుకు? నేను చేసినా ఏ ఆరోపణకు ఆర్కే సమాధానం చెప్పలేదు. ఆయన మౌనం తప్పులను అంగీకరించినట్లేనని లోకేష్ పేర్కొన్నారు.





# తాడేపల్లిలో లోకేష్‌కు నీరాజనం









# జగన్‌రెడ్డి సిఎంగా ఉన్నంతకాలం ఏపికి పెట్టుబడులు రావు!

## ఆయనను వదిలించుకుంటేనే ఆంధ్రప్రదేశ్‌కు భవిష్యత్తు ● కేన్సాస్ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో కోమటి జయరాం





కేన్సాస్(యుఎస్ఎ): జగన్‌రెడ్డి సిఎంగా ఉన్నంత కాలం ప్రవాసాంధ్రులు పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌కురారని,దీనివల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేక ఇతర రాష్ట్రాలు, దేశాలకు వలసలు వెళ్లే పరిస్థితులు తలెత్తుతాయని యుఎస్ఎ ఎన్ఆర్ఐ టిడిపి అధ్యక్షుడు కోమటి జయరాం పేర్కొన్నారు. జగన్ రూపంలో రాష్ట్రానికి పట్టిన శనిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు త్వరగా వదిలించుకుంటేనే ఏపికి భవిష్యత్తు ఉంటుందని యుఎస్ఎ ఎన్ఆర్ఐ టిడిపి అధ్యక్షుడు కోమటి జయరాం అన్నారు. కేన్సాస్ నగరంలో ఎన్టీ ఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా 7వ మినీ మహానాడు యుఎస్ఎ ఎన్ఆర్ఐ టిడిపి కోఆర్డినేటర్ కోమటి జయరాం అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కడప పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బరావులతో కలసి కోమటి జయరాం తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఎన్టీ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోమటి జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనలో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టంజరిగింది, ఆయనను త్వరగా వదిలించుకోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి కేసుల మాఫీ కోసమే సిఎం జగన్ ఇటీవల విశాఖ పర్యటనలో తాపత్రయ పడ్డారన్నారు.

### నేరగాడి పాలనలో క్షీణించిన శాంతిభద్రతలు

**- మన్నవ సుబ్బారావు**

గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. 42నెలల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఎవరికీ రక్షణలేని పరిస్థితి నెలకొందన్నారు. పోలీసులు, నేరస్థులు కలిసి పనిచేస్తున్నారని సుప్రీం కోర్టులో సిబిఐ అఫిడవిట్ వేసిందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థపైనా, జగన్మోహన్ రెడ్డిపైన సొంత చెల్లే విశ్వాసం కోల్పోయింది. వివేకానందరెడ్డి హత్యకేసును పక్కరాష్ట్రానికి బదిలీచేయమని కోరడమే ఇందుకు నిదర్శనమన్నారు. నేరగాడి పాలనలో రాష్ట్రంలో అరాచకం ప్రబలిపోయిందని ఆందోళన వ్యక్తంచేశారు.


### ఎన్టీఆర్ మనుమరాలిగా పుట్టడం అదృష్టం: మనస్విని


ఎన్టీఆర్ మనవరాలు మనస్విని కంభంపాటి మాట్లాడుతూ ఎన్టీఆర్ చాలా క్రమశిక్షణతో జీవించారు. ఆయన మనవరాలిగా పుట్టడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఎన్టీఆర్ చిత్రాల్లోని పాటలు,సాంస్కృతిక కార్యక్రమాలతో యువత, చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమంలో తానా పూర్వాధ్యక్షులు సతీష్ వేమన, లక్ష్మీ నాయుడు వెలకటూరి, కేన్సాస్ స్టేట్ ఎన్ఆర్ ప్రెసిడెంట్ రావు ద్రోణవల్లి, వైస్ ప్రెసిడెంట్ అరుణ్ కొమ్మినేని, జనరల్ సెక్రటరీ వెంకట్ నల్లూరి, ట్రెజరర్ గౌతమ్ నల్లూరి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవల్లిక వట్టెం, యూత్ కోఆర్డినేటర్ రతన్ కొమ్మినేనితో పాటు కనీవినీఎరుగని రీతిలో పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు.

### విధ్వంసకుడి పాలనలో రాష్ట్రం అధోగతి

**- ఆర్.శ్రీనివాసరెడ్డి**

ముఖ్యఅతిధిగా హాజరైన కడప పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి పాలనలో ఆంధ్ర రాష్ట్రం కన్నీరు కారుస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ప్రవాసాంధ్రులు స్పందించాల్సిన అవసరం ఉంది. తక్షణమే ప్రతిఒక్కరూ మేల్కొని నష్టనివారణ చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసేందుకు అందరం కలసికట్టుగా నడుంబిగించాలాని పిలుపునిచ్చారు. విధ్వంసకుడి పాలనలో రాష్ట్రం అన్ని విధాలా కుంటుపడిందన్నారు. ఆర్థికంగా రాష్ట్రం అథఃపాతాళంలోకి వెళ్లింద, జగన్, ఆయన కుటుం బం వ్యక్తిగతంగా ఆర్థికంగా పరిపుష్టి చెంది.. రాష్ట్రాన్ని అంధకారంలోకి తీసుకెళ్లారని అన్నారు. ప్రతి కార్యక్రమానికి తన పేరు, తన తండ్రి పేరు పెట్టుకునే ఉత్సాహం అభివృద్ధిలో చూపడం లేద న్నారు. పేర్ల పిచ్చితో చివరకు శ్మశానాలకు కూడా తండ్రి పేరు పెట్టుకుంటారేమోనని శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు.





# తెలుగుదేశం విజయానికి సహకారం అందించండి!

## ఎన్ఆర్ఐ టిడిపి సభ్యులకు రాజేంద్రప్రసాద్ పిలుపు




**ఫిలడెల్ఫియా(యుఎస్ఎ):** ఆంధ్రప్రదేశ్ శ్రేయస్సు దృష్ట్యా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ఎన్ఆర్ఐ టిడిపి సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. అమెరికా దేశంలోని ఫిలడెల్ఫియా రాష్ట్రం ఫిలీ సిటీలో ఎన్నారై టిడిపి నాయకులు, తానా మహాసభలు-2023కు కన్వీనర్ రవి పొట్లూరి ఆధ్వర్యంలో జరిగిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి వైవిబి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో అరాచక శక్తులు రాజ్యమేలుతుండటంతో అభివృద్ధి కనుమరుగైపోయిందన్నారు. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు. జన్మభూమి రుణం తీర్చుకోవడం కోసం ప్రతి ఒక్క ఎన్నారై టిడిపి సభ్యుడు నడుం బిగించి, రాబోయే ఎన్నికలలో క్రియాశీలకంగా పని చేయాలన్నారు. అందుకోసం ఎన్నారై టిడిపి సభ్యులు ఎన్నికలకు నెలరోజుల ముందు ఎపికి వచ్చి తమతమ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం అంకితభావంతో పనిచేయాలన్నారు.

### ఎటువంటి త్యాగాలకైనా సిద్ధం!

తానా మహాసభల కన్వీనర్ పొట్లూరి రవి పొట్లూరి మాట్లాడుతూ తెలుగు ప్రజల సంక్షేమం కోసం, తెలుగునేల భవిష్యత్తుకోసం ఎన్ఆర్ఐ టిడిపి సభ్యులందరం అన్నివిధాలుగా సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తేవడానికి తమపరిధిలో శాయశక్తులా కృషి చేస్తామని అన్నారు. నాట్స్ కన్వీనర్ అప్పసాని శ్రీధర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయానికి, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేయడం కోసం ఎన్నారై టిడిపి నాయకులంతా ఎటువంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా వై.వి.బి.రాజేంద్రప్రసాద్‌ని ఎన్నారై టిడిపి నాయకులు సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎన్నారై టిడిపి నాయకులు మందలపు రవి, కోగంటి విశ్వనాథ్, రావుల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.




## కేన్సాస్‌లో యన్‌టిఆర్ శతజయంతి



తెలంగాణం

తెలంగాణ తెలుగు దేశం పార్టీ



## రైతులు, యువత, మహిళల

# సమస్యలపై ఉద్యమించాలి

- **సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడితెచ్చేలా పోరాటం చేయాలి**
- **అనుబంధ సంఘాల సమావేశంలో కాసాని జ్ఞానేశ్వర్**

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 14: కష్టాల్లో ఉన్న ప్రజలకు మనం అండగా నిలిస్తే ఆదరిస్తారు, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేలా మన పోరాటం ఉండాలని తెలంగాణా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పార్టీ నేతలకు సూచించారు. జ్ఞానేశ్వర్ అధ్యక్షతన సోమ వారం ఎన్టీఆర్ భవన్‌లోపార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... రైతాంగం, యువత, మహిళలు, బడుగు, బలహీనవర్గాలన్నీ సమస్యల ఊబిలో చిక్కుకొని అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు మనం అండగా నిలిస్తే ఆదరిస్తారు, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేలా మన పోరాటం ఉండాలని అన్నారు. టిఆర్ ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు సంబంధించి రూ.3,500 కోట్ల ఫీజులు పెండింగ్‌లో పెట్టింది, సంక్షేమ హాస్టళ్లలో పురుగుల అన్నం, కుళ్లిన కూరలు, రోడ్డెక్కుతున్న విద్యార్థులు, పెరిగిన నిరుద్యోగం, యువత ఆత్మహత్య లు... ఇలా రాష్ట్రంలో ఎటూచూసినా విషాద దృశ్యాలే దర్శనమిస్తున్నాయని అన్నారు.

గత ఎనిమిదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణాలో 8 వేలకుపైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీస మద్దతు ధరరాక అన్నదాతలు కుప్పలపై గుండె ఆగిచనిపోతుండటం దారుణం. ఇన్సూరెన్స్, ఇన్ పుట్ సబ్సిడీ లేదు. గత ఎనిమిదేళ్లలో బిసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ వర్గాల సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టారు. బలహీనవర్గాల ప్రజలను క్షోభ పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విద్య,వైద్య, ఉపాధి, వ్యవసాయ రంగాల్లో ముందున్న తెలంగాణాను ఇప్పుడు అధోగతి పాల్జేశారు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అనుబంధ సంఘాలు తెలుగుదేశం పార్టీకి పునాది లాంటివి, తెలుగురైతు, తెలుగుమహిళ, తెలుగుయువత, టిఎన్ టియుసి, టిఎన్ఎస్ఎఫ్, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఐ.టిడిపి వంటి సంఘాలన్నీ పునరుత్తేజం పొంది పార్టీ పునర్నిర్మాణానికి పునరంకితం కావాలని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. పదవులు అలంకార ప్రాయం కాదు, చురుగ్గా పనిచేసే వాళ్లకే కమిటీల్లో ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ సమా వేశం లో టిడిపి అనుబంధ సంఘాల నాయకులు తిరునగరి జ్యోత్స్న (తెలుగుమహిళ), ఎంకె బోస్ (టిఎన్ టియుసి), పొగాకు జయచందర్ (తెలుగుయువత), శ్రీపతి సతీష్‌కుమార్ (బిసి సెల్), పోలంపల్లి అశోక్ (ఎస్సీ సెల్), వర్లపల్లి రవీందర్ (టిఎన్ఎస్ఎఫ్), బడుగు దానయ్య (చేనేత), హరికృష్ణ (ఐ-టిడిపి) తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి కార్యకర్తలే గుండెకాయ

తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ, పోరాట పటిమ కలిగిన కార్యకర్తలే గుండెకాయ అని తెలంగాణా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. టి.టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యదర్శులతో జ్ఞానేశ్వర్ సోమవారం ఎన్టీఆర్ భవన్ లో విడివిడిగా సమావేశమయ్యారు. పార్టీ సభ్యత్వ నమోదు, కమిటీల భర్తీ, సంస్థాగత నిర్మాణంపై నాయకుల సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... పదవులు అనుభవించిన నాయకులు స్వార్థప్రయోజనాలతో పార్టీని వీడివెళ్లినా తెలుగుదేశం పార్టీని గుండెల్లో నిలుపుకున్న అసలుసిసలైన కార్యకర్తలు పార్టీ వెంటే ఉన్నారని అన్నారు. పనిచేసే వాళ్లను ప్రోత్సహించి వారికి తగిన గుర్తింపు ఇస్తామని చెప్పారు. జవాబుదారీతనం ఉండేలా పార్టీని పునర్నిర్మిస్తామని తెలిపారు. ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడేలా అందరం కలసికట్టుగా పనిచేద్దామని అన్నారు.









# బలహీనవర్గాల పార్టీ తెలుగుదేశం

- టిడిపిని బలోపేతం చేయడం బడుగుల బాధ్యత
- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్
- ఆర్కేపురం డివిజన్ నుంచి పలువురు టిడిపిలో చేరిక

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 14: మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ టిడిపి అధ్యక్షులు బొడ్డు నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎన్టీఆర్ భవన్‌లో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాసాని మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ఇంటిపార్టీ తెలుగుదేశమని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో టిడిపికి బిసిలు నాయకత్వం వహిస్తున్నారంటే దానికి కారణం ఎన్టీఆర్, చంద్రబాబులేనని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసిలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడం వల్లే తనలాంటి ఎందరో జిల్లాపరిషత్ ఛైర్మన్లు అయ్యారని, ఆ తర్వాత రాష్ట్రమంత్రులుగా, కేంద్రమంత్రులుగా కూడా రాణించగలిగారని గుర్తుచేశారు. శాసన సభ, లోక్ సభ అధిపతులుగా బడుగులు కాగలిగారంటే అదంతా తెలుగుదేశం ఘనతే అన్నారు. పెత్తందార్ల అణచివేత నుంచి బడుగులను విముక్తం చేసి నిజమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఇవ్వడమే కాకుండా రాజ్యాధికారంలో భాగస్వాములను చేసిన పార్టీ రుణం తీర్చుకోలేనిదని అన్నారు. టిడిపి బలోపేతమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమా న్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు.

## జ్ఞానేశ్వర్ నేతృత్వంలో టి.టిడిపిలో నూతనోత్తేజం

### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని



హైదరాబాద్(చైతన్యరథం), నవంబర్ 14: తెలంగాణా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీలో నూతనోత్తజం రాగలదన్న ఆశాభావాన్ని రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని వ్యక్తం చేశారు.

జ్ఞానేశ్వర్ ప్రమాణ స్వీకారం అనంతరం ఇటీ వల ఆమె స్పందిస్తూ.. ఇటీవల టిడిపి శ్రేణుల్లో హర్షాతిరేకాలే అందుకు నిదర్శనమని అన్నారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా హైదరాబాద్‌లో విజయవంతమైన భారీ ర్యాలీనే రుజువని అన్నారు. బాధ్యతలు చేపట్టిన మరునాటి నుండే ప్రతిరోజూ నాయకులతో సమీక్షలు, కార్యకర్తలతో మమేకం కావడం శుభశూచకమన్నారు. కాసాని నాయకత్వంలో టిడిపికి పూర్వ వైభవం వస్తుందనే నమ్మకం శ్రేణుల్లో నెలకొందన్నారు. రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి తెలుగుదేశం అభివృద్ధి, సంక్షేమంపై ప్రచారం చేయాలని, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసి చేరువకావాలని సుహాసిని ఆకాంక్షించారు.



## జ్ఞానేశ్వర్‌కు కంభంపాటి అభినందన

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 14: తెలుగుదేశం తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కాసాని జ్ఞానేశ్వర్‌ను మాజీ ఎంపి, టిడిపి రాష్ట్రవ్యవహారాల ఇన్‌చార్జి కంభంపాటి రామ్మోహన్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీరారాజు నాయక్ కలిసి అభినందనలు తెలిపారు. జ్ఞానేశ్వర్ నేతృత్వంలో తెలంగాణాలో తెలుగుదేశంపార్టీ గతవైభవం సంతరించుకోగలదన్న ఆశాభావాన్ని కంభంపాటి వ్యక్తం చేశారు. ఆయన నేతృత్వంలో గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసేందుకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.





తెలంగాణా టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను సత్కరిస్తున్న టిటిడిపి రాష్ట్ర కార్యదర్శి కానుగుల శేఖర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేజండ్ల కిషోర్ బాబు

## జాతీయం
## NATIONAL NEWS



## మెయిన్‌పురి లోక్‌సభ స్థానానికి డింపుల్ యాదవ్ నామినేషన్

లక్నో, నవంబరు 14 : ఉత్తర్ ప్రదేశ్ లోని మెయిన్‌పురి లోక్‌సభ నియోజకవర్గంలో ఉప ఎన్నిక కోసం సమాజ్‌వాది పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి అఖిలేష్ యాదవ్ సతీమణి, మాజీ ఎంపీ డింపుల్ యాదవ్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. గత నెల 10న ములాయం సింగ్ యాదవ్ మరణించడంతో ఈ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించవలసి వచ్చింది. తన భర్త అఖిలేష్ యాదవ్‌తో కలిసి మెయిన్‌పురి కలెక్టరేట్‌కు వెళ్లి ఆమె తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అంతకు ముందు వారు ములాయంసింగ్ యాదవ్ సమాధి వద్దకు వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె తన మామ, సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకులు ములాయంసింగ్ యాదవ్‌ను గుర్తుచేసుకున్నారు. నేతాజీ (ములాయం) ఆశీర్వాదాలు తమకు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు. ఈ స్థానానికి డిసెంబరు 5న పోలింగ్ జరుగుతుంది. 8న ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు. ఇక్కడ అధికార బీజేపీ తన అభ్యర్థిని ఇంకా ఖరారు చేయలేదు. ఇక కాంగ్రెస్, బీఎస్పీ, శివలాల్ యాదవ్‌కు చెందిన ప్రగతిశీల్ సమాజ్‌వాది లోహియా పార్టీలు ఈ స్థానంలో పోటీ చేస్తాయా? లేదా? అనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. కాగా, కన్నౌజ్ ఎంపీగా ఉన్న అఖిలేష్ యాదవ్ ముఖ్యమంత్రి కావడంతో లోక్‌సభ స్థానానికి రాజీనామా చేశారు. డింపుల్ యాదవ్ 2012లో ఆ స్థానంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2019లో బీజేపీ అభ్యర్థి సుబ్రత్ పాథక్ చేతిలో డింపుల్ యాదవ్ ఓడిపోయారు. ములాయం మరణంతో ఇప్పుడు ఆమెకు మళ్లీ పార్లమెంటులో అడుగుపెట్టే అవకాశం వచ్చింది.

# విజయన్ సర్కార్‌కు కేరళ హైకోర్టులో చుక్కెదురు



తిరువనంతపురం, నవంబరు 14: యూనివర్శిటీకి వైస్ ఛాన్సలర్ నియామకం విషయంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు సోమవారం కేరళ హైకోర్టులో చుక్కెదురైంది. యూనివర్శిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం విషయంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు, గవర్నర్ ఆరిఫ్ ఖాన్‌కు మధ్య వివాదం తలెత్తింది. కేరళ యూనివర్శిటీ ఆఫ్ ఫిషరీస్ అండ్ ఓషన్ స్టడీస్ వైస్‌ఛాన్సలర్‌గా డాక్టర్ రిజి జాన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఈ నియామకం చట్టవిరుద్ధమని పేర్కొంది.యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉందని స్పష్టంచేసింది. యూజీసీ నిబంధనలకు అనుగుణంగా కొత్త వైస్‌ఛాన్సలర్ నియామకం చేపట్టాల్సిందిగా ఛాన్సలర్ ఆఫ్ యూనివర్శిటీస్ గవర్నర్ ఖాన్‌ను ఆదేశించింది. గవర్నర్ గత నెలలో తొమ్మిది యూనివర్శిటీల వైస్‌ఛాన్సలర్ల నియామకాలు యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, వారిని తమ తమ పదవుల నుంచి దిగిపోవాల్సిందిగా కోర్టు ఆదేశించింది. దీంతో, కేరళ యూనివర్శిటీల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య వివాదం మొదలైంది. ఇందుకు ప్రతిగా, విశ్వవిద్యాలయాల ఛాన్సలర్‌గా గవర్నర్‌ను తొలగించి ప్రముఖ విద్యావేత్తలను నియమించాలని ప్రతిపాదిస్తూ కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ రూపొందించింది.


### ఆ ఆర్డినెన్స్ రాష్ట్రపతికి పంపుతాను: గవర్నర్

రాష్ట్ర ప్రభుత్వం ఆ ఆర్డినెన్స్‌ను సంతకం చేయడానికి రాజ్‌భవన్‌కు పంపింది.ఇది తన అధికారాలను తగ్గిస్తూ ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ అని, తనకు తానుగా తీర్పు చెప్పలేనందున దీనిని రాష్ట్రపతికి పంపిస్తానని గవర్నర్ ఆరిఫ్‌ఖాన్ మీడియాకు తెలిపారు. గవర్నర్ సంతకంచేస్తేనే ఆ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తనను లక్ష్యంగా చేసుకొందని గవర్నర్ చెప్పారు. మరోవైపు రాష్ట్ర స్థానిక పరిపాలన శాఖ మంత్రి ఎం.బి.రాజేష్ తిరువనంతపురంలో విలేకరులతో మాట్లాడుతూ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని రాజ్యాంగం ప్రకారం గవర్నర్ తప్పకుండా ఆమోదించాల్సి ఉంటుందనిచెప్పారు. ఆయన రాజ్యాంగాన్ని అమలుచేస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్, బీజేపీలు తప్పుపట్టాయి.

# చాక్లెట్లు, డ్రైఫ్రూట్లు ఇచ్చి బాలికలపై అత్యాచారం

**మురుగ మఠం మాజీ పీఠాధిపతిపై 694 పేజీల ఛార్జిషీట్**

బెంగళూరు, నవంబరు 14: బాలికలపై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లాలోని ప్రముఖ మురుగ మఠం మాజీ పీఠాధిపతి లింగాయత్ సీయర్ శివమూర్తి మురుగ శరణారావుపై పోలీసులు 694 పేజీల ఛార్జిషీటును జిల్లా రెండవ అదనపు సెషన్స్ కోర్టులో సోమవారం సమర్పించారు. శివమూర్తి లీలలు తవ్వేకొద్దీ ఒక్కొక్కటీ వెలుగులోకి వస్తున్నాయి. 2013 - 2015 మధ్య కాలంలో శివమూర్తి 13ఏళ్ల బాలికపై అనేక సార్లు అత్యాచారంచేశాడు మఠంలో అందరూ నిద్రించిన తర్వాత 64ఏళ్ల స్వామిజీ మఠానికి చెందిన పాఠ శాల హాస్టల్ నుంచి మైనర్ బాలికలను తన గదికి పిలిపించుకొనే వాడు. వారికి చాక్లెట్లు, డ్రైఫ్రూట్లు ఇచ్చి అత్యాచారం చేసినట్లు ఇద్దరు బాలికలు చెప్పినట్లు ఈ కేసు దర్యాప్తు చేసిన పోలీసులు చార్జ్‌షీటులో పేర్కొన్నారు. హాస్టల్‌లో రాత్రి 9 గంటలకు అందరూ భోజనం చేసి నిద్రపోయిన తరువాత ప్రతి రోజూ స్వామిజీ తనను గదికి పిలిపించేవాడని బాధిత బాలికచెప్పింది.తనపై అత్యాచారం చేసి తెల్లవారుజామున 4.30గంటలకు తిరిగి హాస్టల్‌కు పంపి చేవాడని బాధిత బాలిక వివరించింది. తన తల్లి 2012లో చని పోవడంతో తన తండ్రి తనను మురుగ మఠంలోని ప్రియదర్శిని హైస్కూల్‌లో 7వ తరగతిలో చేర్పించినట్లు బాధిత బాలిక తెలిపింది. హాస్టల్ వార్డెన్‌గా రష్మీ అనే ఆమె వచ్చిన తర్వాత స్వామిజీ తమను లైంగికంగా వేధించడం ప్రారంభించినట్లు బాలిక తెలిపింది. రాత్రి 9 గంటలకు వార్డెన్ రష్మీ మరో అమ్మాయితో కలిపి తనను రెండు మూడు సార్లు స్వామిజీ గదిలోకి పంపించినట్లు వివరించింది. చార్జిషీట్‌లో రష్మీ, చిన్న పీఠాధిపతి బసవరాదిత్యస్వామి పేర్లను చేర్చారు. లైంగికనేరాల నుంచి బాలల రక్షణ(పోక్సో) చట్టం కింద సెప్టెంబరు 1న అరెస్టయి శరణారావు ప్రస్తుతం చిత్రదుర్గ జైలులో ఉన్నాడు.






# పట్టు నిలుపుకున్న అగ్రరాజ్యాధినేత బైడెన్

## ట్రంప్ ఆశలపై నీళ్లు... సెనేట్పై డెమొక్రాట్ల పట్టు



వాషింగ్టన్: ఎగ్జిట్‌పోల్ అంచనాలను తలకిందులు చేస్తూ సంప్రదాయంగా వస్తున్న ఫలితాలను బద్దలు కొడుతూ సెనేట్‌పై అగ్రరాజ్య అధ్యక్షుడు బైడెన్ పట్టు నిలుపుకున్నారు. రిపబ్లికన్‌పార్టీ ఆశలపై నీళ్లు చల్లుతూ, మళ్లీ అధ్యక్ష పదవి చేపట్టాలన్న డొనాల్డ్ ట్రంప్ ఆకాంక్షను పటాపంచలు చేస్తూ అమెరికా అధికార పార్టీ సత్తా చాటింది. సెనేట్‌లో అవసరమైన 50 సీట్లను గెలుచుకున్న డెమొక్రాట్లు తమ కార్యవర్గ అజెండా అమలుకు సిద్ధం అవుతున్నారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్ రెండేళ్ల పాలనకు రిఫరెండంగా భావించిన మధ్యంతర ఎన్నికల్లో అధికార డెమొక్రాట్లు సత్తా చాటారు. సంప్రదాయంగా అధికార పార్టీకి వ్యతిరేకంగా వచ్చే మధ్యంతర ఎన్నికల ఫలితాల ధోరణి ఈసారి మారింది. ప్రస్తుత ఎన్నికల్లో డెమొక్రాట్లు అమెరికా సెనేట్‌పై నియంత్రణ నిలుపుకున్నారు. మధ్యంతర ఎన్నికల్లో బైడెన్‌కు షాక్ తప్పదని, రిపబ్లికన్ల జోరు ముందు డెమొక్రాట్లు బేజారుకాక తప్పదన్న ఎగ్జిట్ పోల్ అంచనాలు తలకిందులయ్యా యి. పెరిగిన ద్రవ్యోల్బణం, తగ్గిన బైడెన్ ప్రజాదరణ నేపథ్యంలో చట్టసభల్లో పట్టు సాధించాలనుకున్న రిపబ్లికన్ల ఆశలపై మధ్యంతర ఫలితాలు నీళ్లు చల్లాయి. నెవాడాలో డెమొక్రాట్ అభ్యర్థి క్యాథరీన్ కోర్టెజ్ మాస్టో గెలుపుతో సెనేట్‌లో డెమొక్రాట్లకు అవసరమైన 50 సీట్ల మెజారిటీ వచ్చేసింది. ఎగువ సభలో ఏదైనా బిల్లుకు 50-50ఓట్లు వస్తే ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ కీలకమైన ఓటు వేసే అవకాశం ఉంది. దీంతో సెనేట్ పూర్తిగా డెమొక్రాట్ల నియంత్రణలోకి వచ్చినట్లేనని తెలుస్తోంది. జార్జియా సెనేట్ ఎన్నిక ఫలితాలు డిసెంబర్ 6న వెలువడనున్న దృష్ట్యా ఇది కూడా డెమొక్రాట్ల ఖాతాలో చేరితే సెనేట్‌లో మెజారిటీ మరింత పెరగనుంది. ఫలితాలపై స్పందించిన అగ్రరాజ్య అధినేత జో బైడెన్... 2024 ఎన్నికల్లోనూ డెమొక్రాట్ల గెలుపుపై ధీమా వ్యక్తంచేశారు. సెనేట్‌పై నియంత్రణ బైడెన్‌కు మంచి అవకాశమన్న వాదన ఉంది. దేశీయ, విదేశీ వ్యయ విధానం సహా పలు కీలక ప్రతిపాదనల ఆమోదానికి మార్గం సుగమం కానుంది. ప్రతినిధుల సభపై రిపబ్లికన్లు సానుకూలంగా ఉన్నప్పటికీ మధ్యంతర ఎన్నికలు మాత్రం వారికి ఆశాజనక ఫలితాలు మాత్రం అందించలేదు. రిపబ్లికన్‌పార్టీ కూడా సెనేట్‌లో 49స్థానాలు దక్కించుకున్నప్పటికీ వారు మరిన్ని స్థానాలను ఆశించారు. ఈ ఫలితాలతో రిపబ్లికన్ పార్టీలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో వచ్చే వారం జరగాల్సిన పార్టీ నాయకత్వ ఎన్నికలను వాయిదా వేయాలని కోరుతూ ముగ్గురు రిపబ్లికన్ సెనేటర్లు లేఖ రాశారు. మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్‌ల వైఫల్యంతో తాము తీవ్ర నిరాశ చెందామని, దానికి అనేక కారణాలు ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. 2024లో గెలవాలంటే అవకాశాలను మరింత మెరుగుపరచుకోవాలని,దాని కోసం తీవ్ర చర్చలు జరగాలని వెల్లడించారు. సెనేట్ ఫలితం అనంతరం.. 'పాత పార్టీ చచ్చిపోయింది. దాన్ని పాతిపెట్టే సమయం వచ్చింది. కొత్తగా ఏదైనా నిర్మించాలి' అని మిస్సోరీకి చెందిన రిపబ్లికన్ సెనేటర్ జోష్ హాలీ ట్వీట్ చేశారు. 2024 అధ్యక్ష ఎన్నిక పోటీపై ట్రంప్ ప్రకటన చేయనున్న నేపథ్యంలో ఈ ఫలితాలు ఆయనకు అశనిపాతంలా మారాయి.

# సుదీర్ఘకాలం తర్వాత అమెరికా-చైనా అధ్యక్షుల సుదీర్ఘ భేటీ

## కమ్యూనికేషన్లు, ఆరోగ్య, ఆహారభద్రతపై విస్తృత చర్చ ◆ తైవాన్ విషయంలో తమ వైఖరి మారలేదన్న బైడెన్



వాషింగ్టన్: ఇండోనేషియాలోని బాలిలో సోమవారం జరిగిన జి-20 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా యుఎస్ అధ్యక్షుడు జో బిడెన్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ మధ్య 2017 తర్వాత తొలిసారి ఏకాంత చర్చలు సాగాయి. మూడున్నర గంటలపాటు సాగిన ఈ సమావేశంలో పలు కీలకనిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం జో బైడెన్ విలేకరులతో మాట్లాడుతూ అమెరికా, చైనాల మధ్య కొత్త ప్రచ్ఛన్నయుద్ధం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అయితే బీజింగ్ క్లెయిమ్ చేస్తున్న స్వయం-పాలిత ద్వీపమైన తైవాన్‌కు సంబంధించి యుఎస్ యొక్క విధానం మారలేదని బిడెన్ పునరుద్ఘాటించారు. తైవాన్‌పై చైనా బలవంతపు దూకుడు చర్యలపై బైడెన్ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఇది తైవాన్ జలసంధి అంతటా శాంతి, స్థిరత్వాన్ని బలహీనపరిచిందని, ప్రపంచ శ్రేయస్సును దెబ్బతీస్తుందని అన్నారు. జిన్‌పింగ్ మాట్లాడుతూ... యునైటెడ్ స్టేట్స్ తమ వన్-చైనా విధానానికి కట్టుబడి ఉంటుం దని తానుఆశిస్తున్నానని ఆయన అన్నారు.

ఇద్దరు నాయకులు తమ దేశాల మధ్య సీనియర్ అధికారిక స్థాయి కమ్యూనికేషన్‌లను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తున్నామన్నసంకేతాలు ఇచ్చారు. బైడెన్, జిన్ పింగ్ ఇద్దరూ వ్యూహాత్మక కమ్యూనికేషన్‌లను నిర్వహించడానికి, క్రమం తప్పకుండా సంప్రదింపులు జరపడానికి అంగీకరించారని చైనా ప్రభుత్వ మీడియా నివేదించింది. వాతావరణ మార్పు, ఆరోగ్యం, ఆహార భద్రత వంటి సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక ప్రయత్నాలను లోతుగా అధ్యయనం చేయడానికి బైడెన్, జిన్ పింగ్ అంగీకరించినట్లు వైట్ హౌస్ తెలిపింది.

# బెస్తల సమస్యలపై జగన్‌రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యం

## నిరసనగా కర్నూలులో నిరహారదీక్ష



కర్నూలు (చైతన్యరథం), నవంబర్ 14: బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలులోని శ్రీ కృష్ణదేవరాయల సర్కిల్ ధర్నా చౌక్ లో సోమవారం నిరాహారదీక్ష చేపట్టారు. బెస్త కార్పొరేషన్ కు వెంటనే నిధులు మంజూరు చేయాలని గతనెలలో అన్ని జిల్లాల కలెక్టర్ లకు వినతి పత్రాలు ఇచ్చామని...ఇంత వరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు. బెస్త కులస్తుల సంక్షేమానికి, స్వయం ఉపాధికి, ఆర్థికంగా ఎదుగుదల కు ఒక్క అడుగు కూడా వేయకపోవడం చాలా బాధాకరమని అన్నారు. దీక్షకు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు ప్రముఖులు సంఘీభావం తెలిపారు. సామాజిక ఉద్యమ నేత, గంగపుత్ర రాజ్యాధికార మహాసభ అధ్యక్షులు పగడాల కోదండ నిమ్మరసం ఇచ్చి సాయంత్రం దీక్షను విరమింపజేశారు. బెస్తసాధికార కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు టిడిపి ఇన్చార్జి టీజి.భరత్, టిడిపి పాణ్యం ఇన్చార్జి గౌరు చరిత రెడ్డి, పత్తికొండ టిడిపి ఇన్చార్జి కేయి శ్యాంబాబు, కోడుమూరు టిడిపి ఇన్చార్జి ప్రబాకర్ , యాదవ సాధికార కమిటి రాష్ట్ర కన్వీనర్ వై.నాగేశ్వరరావు యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, నంద్యాల పార్లమెంటు మహిళ అధ్యక్షురాలు పార్వతమ్మ, టిడిపి కర్నూలు బిసి సెల్ అధ్యక్షులు సత్రం రామక్రిష్ణ, బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు టి.శేషఫణి, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి అధ్యక్షులు కురువ రవి, యువజన పోరాట సమితి అధ్యక్షులు వి.వి.నాయుడు, జాతీయ మత్స్యకారుల సంఘం రాయలసీమ ఇన్చార్జి మల్లేపూల శ్రీనివాసులు, కర్నూలు మండలం టీడీపీ అధ్యక్షులు వెంకటేష్ నాయుడు తదితరులు మద్దతు తెలిపారు.



# టీడీపీకే కార్యకర్తలే సైనికులు : అశోక్‌బాబు

విజయవాడ (చైతన్యరథం) నవంబరు 14: దేశసరిహద్దుల్లో దేశ రక్షణ కోసం వారి ప్రాణాలను సైతం అడ్డుపెట్టి సోల్జర్స్ యుద్ధం చేస్తారని, తెలుగుదేశం పార్టీకి కూడా అటువంటి సోల్జర్సే ఉన్నారని, పార్టీకి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా ఎదుర్కొనేందుకు కార్యకర్తలే సోల్జర్స్‌గా మారి ఎప్పటికప్పుడు పార్టీని కాపుడుతున్నారని ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఆటోనగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు గద్దె రామమోహన్, తూర్పు నియోజకవర్గ బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీల శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ అశోక్‌బాబు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర పార్టీ తరుపున శిక్షణా తరగతుల పరిశీలకులుగా సొంగా సంజయ వర్మ, అద్దెపల్లి శివ, బోడెంపూడి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి ఎంతో కీలకమని, ఆ ఎన్నికల్లో పార్టీని గెలిపించాల్సిన బాధ్యతను ప్రతి ఒక్క బూత్ కన్వీనర్ తీసుకోవాలని అశోక్‌బాబు కోరారు. రాష్ట్ర ప్రజలు కూడా జగన్ ప్రభుత్వ విధానాలకు విసిగిపోయారని, దాంతో జగన్ దొంగ ఓట్లు, డబ్బులతో గెలవాలని చూస్తున్నారని వారి కుయుక్తులను ప్రతి కార్యకర్త పూర్తి స్థాయిలో అడ్డుకునేందుకు ఓటర్ లిస్టులను పరిశీలించాలన్నారు. ఓటర్ లిస్టులను ఎప్పటికప్పుడు పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలని, తెదేపా సానుభూతి పరుల ఓట్లు తీసివేస్తే వాటిని వెంటనే నమోదు చేయించాలన్నారు. రాష్ట్రంలో ఎప్పుడైనా ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, కావున 2023 ఓటర్ లిస్టు ప్రామాణికంగానే ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున నవంబర్లో వచ్చిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఎంత అవసరమో, ప్రశాంతత కోసం విజయవాడ తూర్పు నియోజకవర్గానికి కూడా గద్దె రామమ్మోహన్ అంతే అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా సూపర్ 30 అనే కంటెస్టు ద్వారా ప్రజలకు వివరించాలన్నారు.

● విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ల శిక్షణా సమావేశం



శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ...

రాష్ట్ర అభివృద్ధి కోసం, యువత భవిష్యత్తు కోసం, రాజధాని అనే తలలేని రాష్ట్రాన్ని బాగుచేసుకునేందుకు చంద్రబాబును గెలిపించుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలపై ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ఓటర్ లిస్టు వెరిఫికేషన్, దాంట్లో అవకతవకలను గుర్తించేందుకు రాష్ట్రం మొత్తం కొత్త టెక్నాలజీ ద్వారా యుద్దాన్ని సులభతరం చేసేందుకు రాష్ట్ర పార్టీ కొన్ని విధానాలను ప్రవేశపెట్టిందన్నారు. దీనికోసం రాష్ట్ర పార్టీ కొందరిని ప్రత్యేకంగా శిక్షాణా తరగతులకు పంపి వారి ద్వారా చైతన్య వంతులను చేయడం జరుగుతుందన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు కూడా వారివారి ఇళ్ళపై, వాహనాలపై జెండాలను కట్టాలని, తద్వారా వారికి కూడా గౌరవం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఫిరోజ్, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషారాణి, ఇస్రం దానియేలు, నందిపాటి దేవానంద్, రత్నం రజిని, గొల్లపూడి నాగేశ్వరరావు, పేరేపి ఈశ్వర్, దాసరి గాబ్రియేలు, వల్లూరు మధు, మోటేపల్లి చిన్నా, గురుప్రసాద్, దేవరపల్లి ఆంజనేయులు, కొలసాని నాగమణిలతో పాటు పెద్దఎత్తున బూత్ కన్వీనర్లు, డివిజన్ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సానుభూతిపరుడి టీ కొట్టు ధ్వంసం

● మండిపడ్డ దామచర్ల జనార్ధన్‌రావు



ఒంగోలు (చైతన్యరథం) నవంబరు 14: ఒంగోలు నగరంలో 50వ డివిజన్ వెంకటేశ్వర కాలనీ (గుంటూరు రోడ్డు జంక్షన్) వద్ద తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడైన రాంబాబు టీ స్టాల్‌ని ఆదివారం రాత్రి మున్సిపాలిటీ సిబ్బంది ధ్వంసం చేశారు. ఘటనపై స్పందించిన దామచర్ల జనార్ధన్‌రావు ఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాంబాబు గత 20 సంవత్సరాలుగా ఇదే స్థలంలో టీ కొట్టు పెట్టుకొని బతుకుతున్నాడని, పార్టీ మారమని బెదిరించి పార్టీ మారనందుకు బలవంతంగా మున్సిపల్ సిబ్బంది పంపించి ఈ స్థలంలో ఉన్న టీ కొట్టుని ధ్వంసం చేయటం దుర్మార్గమన్నారు. బలవంతంగా ఇతర పార్టీల కార్యకర్తలను చేర్చుకోవాల్సిన దుస్థితి వైసీపీకి వచ్చిందన్నారు. ఒంగోలులో ఇలాంటి సంస్కృతిని తీసుకురావద్దు.. గతంలో ఎప్పుడు, ఎవరూ కూడా ఇలాంటి పనులు చేయలేదని ఘటనకు కారకులైన బాలినేని ప్రణీత్‌కు ఇటువంటి రాజకీయాలు తగవని హెచ్చరించారు. పోలీసులు, అధికారులు మీ చేతుల్లో ఉన్నారని నువ్వు ఏది చెప్తే అది జరిగిద్దని అనుకోవద్దు. అధికారం మీ సొత్తేమీ కాదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఒంగోలు నగరంలో కొత్త కార్పొరేటర్లు ఎక్కడబడితే అక్కడ టీ పాయింట్లు, టిఫిన్ హోటల్ పెట్టించి నెల నెల వసూలు చేస్తుంది నిజం కాదా ఈ అధికారి సిబ్బందికి ఇవన్నీ కనబడటం లేదా? అని నిలదీశారు. రాబోయేది వైసీపీ ప్రభుత్వమేనని తప్పుడు పనులకు పాల్పడిన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదని జనార్ధన్‌రావు హెచ్చరించారు. ఈ సమావేశంలో బాధితులు రాంబాబు వారి కుటుంబ సభ్యులతో పాటు, సోమిశెట్టి శ్రీనివాస్, కొఠారి నాగేశ్వరరావు, కమ్మ వెంకటేశ్వర్లు, కామేపల్లి వెంకటేశ్వర్లు, బండారు మదన్, కపిల్ బాషా, రావుల పద్మజ, నిడమనూరు పావని, పసుపులేటి సునీత, హాజీమునిసా, చుండి శ్యాము తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులుగా మారిన పోలీసులు

● కొండేపి సీఐ శ్రీనివాసరావు ఓవర్ యాక్షన్

కొండేపి (చైతన్యరథం) నవంబరు 14: రక్షణ కల్పించవలసిన పోలీసులు భక్షకులుగా తయారయ్యారని అధికార పార్టీ వైకాపా నాయకులు చెప్పిందే వేదంగా వ్యవహరిస్తూ పోలీస్ వ్యవస్థకు మచ్చ తీసుకువస్తున్నారు. కొండేపి నియోజకవర్గంలోని పొన్నలూరు మండలం సంగమేశ్వర దేవస్థానం వద్ద తెలుగుదేశం పార్టీ కొండేపి నియోజకవర్గం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్తీక వనభోజనాలు సమావేశానికి ఏర్పాటు చేసిన సమావేశపు మందిరం, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహం, తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రివర్యులు దామచర్ల ఆంజనేయులు విగ్రహాలను సీఐ పాతంగి శ్రీనివాసరావు తొలగించారు. సాక్షాత్తు సీఐ పాతంగి శ్రీనివాసరావు వైసీపీ అవతారం ఎత్తి దగ్గర ఉండి వనభోజనాల కార్యక్రమం పూర్తిగా నిలుపుదల చేసేందుకు సీఐ అడ్డంకులు సృష్టించటం పట్ల నియోజకవర్గ తెలుగు



తమ్ముళ్లు భగ్గుమంటున్నారు. తెలుగుదేశం పార్టీ కొండేపి నియోజకవర్గ కార్తీక వనభోజనాలు దేవస్థానం వద్ద జరగడానికి వీలు లేదు అని వెంటనే ఆ ప్రాంతాలను తొలగించాలని కొండేపి వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరికూటి అశోక్‌బాబు సీఐ శ్రీనివాసరావుకు ఆదేశాలు ఇవ్వడంతో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి సమావేశం జరపకుండా ఉండేందుకు ఆ ప్రాంగణం మొత్తం తొలగించారు. దీనిపై స్థానిక టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.

# లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలి : వెంకటరమణమూర్తి



పాతపట్నం (చైతన్యరథం) నవంబరు 14: పాతపట్నం నియోజకవర్గంలో 2020 సంవత్సరంలో వాటర్ షెడ్ పథకం ద్వారా గిరిజన, గిరిజనేతర రైతులకు సబ్సిడీ రూపేనా వ్యవసాయ పరికరాలు ఇస్తామని చెప్పి సుమారు 5 లక్షల రూపాయలు లబ్ధిదారుల వాటా కింద వసూళు చేసిన ప్రభుత్వం వారికీ ఇవ్వాల్సిన పరికరాలు ఇప్పటివరకు అందించలేదని, లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కలమట వెంకటరమణమూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీతంపేట ఐ.టి.డి.ఎ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రాజెక్ట్ అధికారికి వినతిపత్రం అందజేశారు. గులుమూరు పంచాయతీలో పాఠశాల ఆవరణలో గల స్థలం కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొనేందుకు పావులు కడపటంతో సదరు విషయాన్ని ప్రాజెక్ట్ అధికారికి తెలియపరిచి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిరమండలం జెడ్.పి.టి.సి బుచ్చిబాబు, అమర్, రమణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలులో బాదుడే బాదుడు

● పాల్గొన్న శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం) నవంబరు 14: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పెనుగంచిప్రోలు మండలం పెనుగంచిప్రోలు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన వాటి పరిష్కారాలకు మార్గాలు చూపించారు. జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు సంతోషంగా లేరని, నిత్యం ప్రజలపై పన్నుల బాదుడు, ధరల మోతతో కుదేలైపోతున్నాడని అన్నారు. గడిచిన మూడున్నర సంవత్సరాలుగా జగన్‌రెడ్డి సాధించింది శూన్యమని సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం

● జీ.వీ ఆంజనేయులు మండిపాటు



పల్నాడు (చైతన్యరథం) నవంబరు 14: జగన్ ప్రభుత్వ మూడున్నర ఏళ్ల పాలనలో పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తూ విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. బాదుడే - బాదుడు కార్యక్రమాన్ని పట్టణ పార్టీ అధ్వర్యంలో స్థానిక రెండో వార్డ్ సీతయ్య నగర్‌లో ఆదివారం సాయంత్రం నిర్వహించగా జీ.వి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటికి తిరిగి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌రెడ్డి, రోజు రోజుకు అరాచకం పెరిగిపోతుందని, అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి : జితేంద్రగౌడ్



గుంతకల్లు (చైతన్యరథం) నవంబరు 14: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పెన్నా నది ప్రవహించి నది పరివాహక ప్రాంతాల రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొన్ని రోజుల ముందు కూడా గుంతకల్లు నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ శాసన సభ్యులు ఆర్.జితేంద్ర గౌడ్ రైతులకు అండగా నిలబడి ఉద్యమాలు చేసిన కూడా ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించలేదు. అయినా జితేంద్ర గౌడ్ పట్టువదలని విక్రమార్కుడిలా మళ్ళీ ఈరోజు పామిడి మండలం నెమలపల్లి వద్ద నుండి పామిడి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ఎత్తున పామిడి పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ నది పరివాహక ప్రాంతాల నష్టపోయిన రైతులను ఆదుకునే వరకు పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పామిడి మండల, పట్టణ, గుంతకల్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల మోసం...
# తల్లీ, కొడుకుల ఆత్మహత్యాయత్నం

● చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న పేద కుటుంబం



అనపర్తి (చైతన్యరథం) నవంబరు 14: అనవర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం, ఆర్.ఎస్. పేటలో 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇంటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందంటూ మనస్థాపన చెందిన కోటిపల్లి కామాక్షి(బీసీ -విశ్వబ్రాహ్మణ), కుమారుడు కోటిపల్లి మురళీకృష్ణ సోమవారం ఉదయం సెల్ఫీ వీడియో విడుదల చేసి పురుగుల మందు తాగారు. దీంతో విషయం తెలుసుకున్న బంధువులు స్థానిక అనపర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యులు కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానికుల కథనం ప్రకారం అర్.ఎస్‌పేటలో గత 40 సంవత్సరాలుగా వీరి కుటుంబంతో సహా నివాస ఉంటున్నారు. ఇల్లు పాతది కావడంతో కొత్త ఇంటికోసం దరఖాస్తు చేసుకోవాలని వైసీపీ సర్పంచ్ దుర్గారావు వీరికి సూచించారు. నెల రోజుల క్రిందట గ్రామ వాలంటీర్ మీకు ఇంటి నిర్మాణం కోసం లోన్ శాంక్షన్ అయిందని మీ పాత ఇంటిని తొలగిస్తే లోన్ డబ్బులతో కొత్త ఇంటిని నిర్మించుకోవచ్చు అని చెప్పడంతో వీరు పాత ఇంటిని తొలగించారు. పర్మిషన్ కోసం పంచాయతీ బోర్డుకి వెళ్లగా మీరు అక్రమణలో ఉన్నారని మీ ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ఇవ్వనంటూ పంచాయతీ అధికారులు వారం క్రిందట ఇంటి స్థలం చుట్టూ ఫినిషింగ్ వేశారు. ఈ విషయంపై కోటిపల్లి మురళీకృష్ణ గతంలో అనేకసార్లు స్పందనలో ఫిర్యాదు చేశారు. స్థానిక సర్పంచ్ ఇంటి లోన్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పిన స్థానిక వైసీపీ నేతలు బాదిరెడ్డి అప్పారావు, తిలపర్తి వీరరాజులతో చేతులు కలిపి ఇంటి స్థలం కాజేయాలని చూస్తున్నారు. దీంతో మనస్థానికి గురైన తల్లీ, కొడుకులు మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.

### తెదేపా నేతల పరామర్శ

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి చేరుకుని తల్లిని కోటిపల్లి కామాక్షిని పరమర్శించి ధైర్యం చెప్పారు..ఈ సందర్భంగా మాట్లాడిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ ప్రభుత్వం ఆక్రమణల పేరిటన పేదలు టార్గెట్ చేస్తూ వారి ఇళ్లను కూల్చుతున్నారని స్థానిక శాసనసభ్యులు సైతం వారి ఆసుపత్రిని రోడ్డు ఆక్రమించి కట్టారని, చిత్తశుద్ధి ఉంటే తోలుత స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆక్రమించిన అక్రమణలను తొలగించాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు దుప్పట్లు, బెడ్ షీట్స్ అందేలా చూడాలి : బొబ్బిలి చిరంజీవులు



పార్వతీపురం (చైతన్యరథం) నవంబరు 14: పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌లో పాల్గొన్న పార్వతీపురం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొబ్బిలి చిరంజీవులు... జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలులో ఉంటున్న విద్యార్థులు చలి తీవ్రతతో భాధపడుతూ అనారోగ్యం పాలు అవుతున్నారని జిల్లాలో ఉన్న సుమారు 1100 సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు దుప్పట్లు బెడ్ షీట్స్ అందెలా చూడాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో జగనన్న లేఅవుట్స్‌లో ఒకే పట్టాలపై నలుగైరుదురు అక్రమాలు చేస్తూ నిర్మాణాలు చేపట్టి ఇళ్ల విషయంలో ఇటీవల రగడ జరగడం జరిగింది. అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని గోపాలపురం ప్రాంతంలో అక్రమాలు చోటు చేసుకున్న తరుణంలో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర విభజన సమస్యలపై పోరాటం చేయలేని దద్దమ్మ జగన్‌రెడ్డి

● ప్రభుత్వంపై విరుచుకుపడ్డ దొమ్మలపాటి రేమష్



మదనపల్లి (చైతన్యరథం) నవంబరు 14: రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీని రాష్ట్ర విభజన సమస్యలపై ప్రశ్నించాలనే కనీసం జ్ఞానం ముఖ్యమంత్రికి లేకపోవడం బాధాకరమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దొమ్మలపాటి రమేష్ వ్యాఖ్యానించారు. ప్రత్యేకహోదా, విశాఖ స్టీల్‌ప్లాంట్, పోలవరం, అమరావతి అభివృద్ధి వంటి సమస్యలు ప్రధాని దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం జగన్‌రెడ్డి చేయకపోవడం ఆయనలోని చేతగానీతనానికి అద్దంపడుతున్నాయన్నారు. సోమవారం మదనపల్లి నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మోదీ రాష్ట్ర పర్యటనలో పాల్గొన్న జగన్‌రెడ్డి పార్టీలకతీతంగా మా బంధం ఉంటుందని పేర్కొనడం సీఎం జగన్‌రెడ్డి చేతగానీతనానికి నిదర్శమన్నారు. ఎక్కడ తనపై ఉన్న అవినీతి కేసుల్లో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందోననే భయంతోనే జగన్‌రెడ్డి ప్రధాని మోదీకి పాదాభివందనాలు చేస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక కేంద్రం ఇచ్చిన నిధుల్ని తన నిధులుగా చెప్పుకుంటున్నారని, అలాగే ఎస్సీలకు వైసీపీ ప్రభుత్వం మేలు చేస్తుందని చెప్పి ఎస్సీలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.9,700 కోట్లు పక్కదారి పట్టించేసి ఎస్సీల ఎదుగుదలకు అడ్డంకంగా మారారన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో జర్నలిస్ట్‌లకు సైతం రక్షణ లేకుండా పోయిందని, టీవీ-5 మూర్తిని సీఐడీ నోటీసులతో ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు దొమ్మలపాటి యశశ్విరాజ్, మోడెమ్ సిద్దప్ప, బీసీ నాయకుడు నాగయ్య, శ్రీరామ విద్యసాగర్, ప్రభాకర్, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు కాశీ శ్రీరామ్ వాల్మీకి, ఐటీడీపీ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు వేల్పుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

కురుపాం (చైతన్యరథం) నవంబరు 14: గరుగుబిల్లి మండలం సంతోషపురంలో ఏనుగులు ధ్వంసం చేసిన పంట పొలాలను నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ తోయ్యక జగదీశ్వరి పరిశీలించారు. పంట నష్టపోయిన రైతు కిల్లాన తిరుపతిరావు తదితర రైతులతో మాట్లాడి ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏనుగుల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని తగు విధముగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ఏనుగులను తరలించడానికి ప్రభుత్వం ఎలాంటి కృషి చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అటవీ అధికారులతో సమన్వయం చేసుకుని ఏనుగుల గుంపును పొలాల మధ్య నుంచి తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూదన్ రావు, అంబటి రాంబాబు, ముదిలి బాబు విజయాంకుశం తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో మితిమీరుతున్న డిప్యూటీ సీఎం అనుచరుల భూకబ్జాలు

● ప్రశ్నిస్తే దాడులు పోలీసులతో తప్పుడు కేసులు... అఖిలపక్ష నేతల మండిపాటు



**కడప (చైతన్యరథం) నవంబరు 14:** కడప నగరంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా అనుచరులు, బంధువులు ఇతరుల భూముల విషయంలో దుర్మార్గంగా వ్యవరిస్తూ, భూకబ్జాలకు పాల్పడుతూ ప్రశ్నిస్తే దాడులు చేసి వారిపైనే కేసులు పెదుతున్నారని పోలీసులు అందుకు సహకరిస్తున్నారని అఖిలపక్ష నాయకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అమీర్‌బాబు నగర అధ్యక్షుడు శివకొండరెడ్డి రాయలసీమ కమ్యునిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రవి శంకర్ రెడ్డి జనతాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిల పక్షం ఆధ్వర్యంలో కడప కార్పొరేషన్ ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు. కడప నగరంలోని టీడీపీ నాయకునికి చెందిన స్థలంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వైసిపి నేతల రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం అక్రమంగా రోడ్డు వేయడం, వైసిపి నేతలు దాడి చేసినా, తిరిగి టీడీపీ నేతలపై కేసు పెట్టడాన్ని నిరసిస్తూ అఖిలపక్షం ఈ నిరసన చేపట్టింది. సచివాలయం ఉద్యోగితో తప్పుడు కేసు పెట్టించిన దానిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. టిడిపి నేత స్థలం విషయంలో కార్పొరేషన్ అధికారులు మరో మారు సర్వే నిర్వహించి న్యాయం చేయాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు, కార్పొరేషన్ అధికారులు వైసిపి నేతలకు మేలుచేసే విధంగా కోర్టు తీర్పులను, చట్టాలను కాదని వ్యవహరిస్తున్నారని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డిపై కేసు పెట్టారని అరెస్టు చేసి కోర్టుకు పెట్టగా ఆయనకు కోర్టు బెయిల్ ఇచ్చిందని కానీ వేధింపుల భాగంగా అతని మరో కేసు పెట్టి రిమాండ్‌కు పంపించారని పేర్కొన్నారు. వీరి తీరు ఇలానే ఉంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని అందుకు ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని అన్నారు. ధర్నా అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు జిల్లాని భాష జిల్లా అధ్యక్షులు ఖాదర్బాషా ఉపాధ్యక్షుడు అమీర్ భాష, పిరయ్య రవి శంకర్ రెడ్డి, మాసాపేట, శివ, ఐటీడిపి నరసింహ, అప్జల్ ఖాజాపిర్, అంజి, సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై అధికారులకు బగ్గు రమణమూర్తి ఫిర్యాదు



**నరసన్నపేట (చైతన్యరథం) నవంబరు 14:** నరసన్నపేట పట్టణంలో గతంలో ఇందిరానగర్ కాలనీలో ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేసిన ఎర్రంనాయుడు చిల్డ్రన్స్‌పార్క్‌ను కొందరు వ్యక్తులు అర్ధరాత్రి అక్రమంగా కూల్చివేశారని, దీనిపై గతంలో తాము అనేకసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు ఇంత వరకు చర్యలు తీసుకోలేదని, కూల్చివేతలకు పాల్పడిన వ్యక్తులపై పునః నిర్మాణం మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బగ్గు రమణమూర్తి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. పోలకి మండలంలో రైతులు వేరుసనగా విత్తనాలు సకాలంలో ప్రభుత్వం రైతులకు అందక పడుతున్న ఇబ్బందులపై పిర్యాదు చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులకు సకాలంలో విత్తనాలు సబ్సిడీలు ద్వారా అందజేశామన్నారు. టీడీపీ హయాంలో విత్తనాల కొరత ఉన్నప్పటికీ గుజరాత్ రాష్ట్రం నుంచి దిగుమతి చేసుకుని రైతులకు అందించామన్నారు. ఇటువంటి చర్యలపై వెంటనే ప్రభుత్వం దుష్టికి తీసుకువెళ్లి సకాలంలో రైతులకు సబ్సిడీ ద్వారా విత్తనాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యదర్శి జల్లు చంద్రమౌళి, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి జామి వెంకటరావు, పార్లమెంట్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి రోణంకి క్రిష్ణం నాయుడు, పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పూతి రమణ, మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి పీసా కృష్ణ, ఉపాధ్యక్షులు యాళ్ల వేణు, పట్టణ మాజీ సర్పంచ్లు, గొద్దు చిట్టిబాబు, పూర్ణ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కావలిలో ముంపు ప్రాంతాలను పరిశీలించిన మాలేపాటి



**కావలి (చైతన్యరథం) నవంబరు 14:** గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వానలకు కావలి పట్టణంలోని వైకుంఠపురం, అన్నపుగుంట సమీపంలోని ఇళ్లలో నీరు చేరి ప్రజలు అవస్థ పడుతున్న నేపథ్యంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పలు కాలనీల్లో పర్యటించారు. అన్నపుగుంటను, రైల్వే ట్రాక్‌ను పరిశీలించారు. ఆ ప్రాంతంలోని 60 కుటుంబాలకు వెంటనే శాశ్వత పరిష్కారం కల్పించాలని అక్కడి నుంచే కావలి కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. అలాగే అన్నపుగుంటను త్వరితగతిన మున్సిపల్ అధికారులు క్లీన్ చేయాలని, అదేవిధంగా రైల్వే జిఎంతో మాట్లాడి మూడవ లైను ఏర్పడకు ముందు ఉన్న పాత కాలువలు పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు నిర్మాణం చేపట్టి ఇరువైపులా డ్రైన్ వ్యవస్థను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమాలను చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పత్రిక విలేకరుల సమక్షంలో తెలియజేశారు. తదుపరి శివ సుబ్బరామయ్య గిరిజన కాలనీలో ముంపుకు గురైన గిరిజనులను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తమకు పక్క గృహాలు మంజూరు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధినేత పర్యటన విజయవంతం చేయాలి : కే.ఈ శ్యామ్‌కుమార్



**పత్తికొండ (చైతన్యరథం) నవంబరు 14:** ఈ నెల 16వ తేదీన జాతీయ టిడిపి అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కర్నూలులోని జిల్లా టిడిపి కార్యాలయం నందు జిల్లాలోని మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పత్తికొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కేఈ శ్యామ్‌కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కే.ఈ ప్రభాకర్, కర్నూలు జిల్లా పరిశీలకులు ప్రభాకర్ చౌదరి, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు సోమిశెట్టి వేంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ బి.టి.నాయుడు, మాజీ ఎమ్మెల్యే చరితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తిక్కారెడ్డి, కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ టీజీ భరత్, కోడుమూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ అకెపోగు ప్రభాకర్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



**పోలవరం (చైతన్యరథం) నవంబరు 14:** పోలవరం మండలం, గూటాల గ్రామంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి జగన్‌రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజలను పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసరాల ధరలు మరియు కరెంట్, ఆర్టీసిచార్జీలు పెంచటం, పన్నుల రూపంలో భారం మోపటం గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి నూనకాని రాంబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాపోలు గణపతి రత్తయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు తోట సత్యనారాయణ, పాత పట్టిసీమ సర్పంచ్ సబ్బవరపు శ్రీరామ్మూర్తి, పార్లమెంట్ తెలుగురైతు కార్యదర్శి ఏనుగుల శ్రీనివాస్, తెలుగురైతు నియోజకవర్గం అధ్యక్షులు కుంచె దొరబాబు, జల్లేపల్లి పెద్దబ్బులు, మాజీ సర్పంచ్ కోవ్వాసి శ్రీను, పాదం ప్రసాద్, మడకం లక్ష్మి, తెలుగుయువత నియోజకవర్గం కార్యదర్శి పెద్దేహావు వీరవెంకట సత్యనారాయణ, గుబ్బ రాంబాబు, రంభ నరసింహారావు, రొంగల సుబ్బారావు, పూడి వెంకట్రావు, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో ఇంటింటికి కందుల నారాయణరెడ్డి



మార్కాపురం (చైతన్యరథం) నవంబరు 14: రాములవీడు గ్రామం, పొదిలి మండలం, రాములవీడు గ్రామంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మీ ఇంటికి మీ కందుల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను మరియు గత తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశమైందని, రాష్ట్రాన్ని జగన్ అండ్ కో దోచుకుని అప్పుల్లో ముంచేశారని అన్నారు. మూడున్నరేళ్ల పాలనలో కనీసం ఒక్క అభివృద్ధి కార్యక్రమం సైతం చేపట్టాలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని రాష్ట్రాభివృద్ధి ఒక్క చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కుందూరు కాశీరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్, తెలుగుదేశం నాయకులు జ్యోతి మల్లికార్జునరావు, మొహమ్మద్ గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన వైసీపీ కార్యకర్తలు



వినుకొండ (చైతన్యరథం) నవంబరు 14: వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో రోజు రోజుకు నమ్మకం సన్నగిల్లుతోందని, ఆ పార్టీ విధానాలు నచ్చక అనేక మంది నేడు టీడీపీలో చేరుతున్నారని నియోజకవర్గ టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. సోమవారం వినుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీకార్యాయంలో బొల్లాపల్లి మండలం మాలపాడు గ్రామానికి పలువురు అధికార పార్టీ నేతలు ఆయన సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి జీవీ ఆంజనేయులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలపై జగన్‌రెడ్డి బాదుడే బాదుడు

● ఉరవకొండలో పయ్యావుల కేశవ్ నిరసన



ఉరవకొండ (చైతన్యరథం) నవంబరు 14: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడు.. దంచుడే దంచుడు అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని నియోజకవర్గ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర సరుకుల ధరల పెంపుతోపాటు చెత్త పన్ను, ఇంటి పన్ను తదితరాల పేరుతో ప్రతి కుటుంబం నుంచి ఏడాదికి కనీసం లక్ష రూపాయిలు దోచుకుంటోందని ఆరోపించారు. సోమవారం వజ్రకరూర్ మండలం వెంకటాంపల్లి పెద్ద తండా, చిన్న తాండా గ్రామాల్లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలకు తోడు విద్యుత్ కోతలు పెరగడంతో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నాశనం చేశాడని ధ్వజ మెత్తారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటగిరిలో తెలుగు మహిళల మాటా-మంతీ



వెంకటగిరి (చైతన్యరథం) నవంబరు 14: తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మాటా -మంతి కార్యక్రమాన్ని నియోజకవర్గ మహిళా నేతలు సోమవారం నియోజకవర్గ కురుగుండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. వెంకటగిరి పట్టణం నందు 13వ వార్డులో పట్టణ అధ్యక్షుడు శ్రీరామదాసు, గంగాధర్, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు గౌరాబత్తిన మాధవి, నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు రుద్రాక్షల కౌసల్యమ్మ ఆధ్వర్యంలో మాటా - మంతి కార్యక్రమం చేపట్టారు. స్థానిక 13వ వార్డు కాశీపేటలోని శ్రీ అంకమ్మ తల్లి గుడి నందు 13వ వార్డు మహిళలు అందరితో కలిసి కార్తీక దీపం వెలిగించారు. వెంకటగిరి పోలేరమ్మ తల్లి అందరికీ తోడుగా ఉండాలని వేడుకొని రాబోయే ఎన్నికల్లో వెంకటగిరి నుండి కురుగుండ్ల రామకృష్ణ ఎమ్మెల్యేగా గెలవాలని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గెలిచేలా ఆశీర్వదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు గుండాల లీలావతి, పూరిమట్ల కుమారి, పెర్నాటి భార్గవమ్మ, కర్నాటి వరలక్ష్మి, కన్నెమ్మ, పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు సరోజనమ్మ, పార్లమెంట్ కార్యదర్శి గుండాల భారతమ్మ, అధికార ప్రతినిధి బుద్ది విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో బీసీలకు అధిక ప్రాధాన్యత

● పిడుగురాళ్లలో యరపతినేని ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం



పిడుగురాళ్ల (చైతన్యరథం) నవంబరు 14: పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ బీసీ సామాజికవర్గానికి చెందిన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక అని, తెలుగుదేశం పార్టీ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే ఏకైక పార్టీ అని, పార్టీ కోసం బీసీలలో ఉన్న అన్ని వర్గాల్లో ఉన్న ప్రజలతో మమేకమై పని చెయ్యవలసిన అవసరం ఉందన్నారు. బీసీలలోని అన్ని వర్గాల వారికి రాష్ట్రవ్యాప్తంగా, పార్లమెంటు స్థాయిల్లో వారివారికి ప్రాధాన్యతనిస్తూ, వారి కమిటీల్లో పార్టీనీ బలోపేతం చెయ్యడం కొరకు వారి వారి వర్గాలకు కమిటీలు ఏర్పాటు చెయ్యడం శుభపరిణామమన్నారు. బీసీ సామాజికవర్గంలోని అన్ని కులాలకు చెందిన వారికి పార్టీ కార్యక్రమాలను విస్తృతపరచి వారిలో చైతన్యం తీసుకువచ్చి దేశ చరిత్రలోనే బీసీలను గుర్తించి వారికి ప్రాధాన్యతనిచ్చి, బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా గుర్తింపు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటానికి బీసీలందరూ కష్టపడి కృషి చెయ్యాలని, దానికి తగిన ప్రణాళికను ఇప్పటి నుంచే రూపొందించుకొని ప్రతి ఒక్కరూ చురుగ్గా పని చెయ్యాలని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి బలం చేకూర్చే విధంగా బీసీ సామాజికవర్గంలోని అన్ని కులాలకు సంబంధించిన నాయకులు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కంకణబద్ధులై పని చెయ్యాలని సూచించారు. బీసీలను బలోపేతం చెయ్యడం కోసం, ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం పలు అంశాలపై యరపతినేని శ్రీనివాసరావు చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎలుక తోలు బుద్ధులు
ఎవరెంత చెప్పినా మారవు
పార్టీ రంగుల పిచ్చితో ఇప్పటికే
రూ.1300 కోట్ల ప్రజాధనం వృధా చేశారు
పైగా కోర్టుల్లో మొట్టికాయలు తిన్నారు
అయినా మళ్ళీ నెల్లూరు జిల్లాలో
అర్బన్ హెల్త్ సెంటర్‌కు
వైకాపా రంగులు వేస్తున్నారు


కొండ కొట్టి ప్యాలెస్ కడుతున్నారు..
నిన్న
రుషికొండ బీచ్ కొట్టేస్తున్నారు...
ప్రైవేటు నిర్వహణకు రుషికొండ బీచ్
నేడు